


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## 400 రోజులు, 4000 కిలోమీటర్లు

# 1100 కిలో మీటర్లు






# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

రజనీకాంత్ ను తిట్టే పని కాదు. ధాన్యం రైతుల కష్టాలు చూడండి. పవన్ కళ్యాణ్ ను ఆడిపోసుకోవడం కాదు. మిర్చి రైతుల బాధలు వినండి. ప్రతిపక్ష నేతల అరెస్టులు, దాడులు కాదు. పొలంలో అన్నదాతల దుస్థితిపై దృష్టి పెట్టండి. కర్షకులకు భరోసా ఇవ్వండి. ప్రభుత్వం నుంచి తగిన సాయం చేయండి.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# జగనాసురుడి పాలన అంతం.. టిడిపి పంతం




**రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు వినూత్న నిరసన**

**పది తలల రావణాసురుడిని పోలిన చిత్రంపై జగన్ అక్రమాలు**

**ఒక్కో అక్రమాన్ని వివరిస్తూ తలల చింపివేత**

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పది తలల జగన్ పాలన అంతం చేయాలని పిలుపు**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. "జగనాసురుడు.. అవినీతి, నేరాల రాక్షసుడు" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. అన్ని నియోజకవర్గాలలో పది తలల రావణాసురుడిని పోలిన చిత్రంతో వున్న ఫోటోలను ప్రదర్శించారు. అనంతరం ఒక్కొక్క ఘోరాన్ని ప్రజలకు వివరిస్తూ ఒక్కొక్క తలను చింపి వేశారు. అవినీతి, అరాచకాలు, అక్రమాలు, ఘోరాలు, నేరాలను వివరిస్తూ ప్రతి తలపైనా ఒక అంశాన్ని

Vలో

# యువగళం జైత్రయాత్రలో మరో మజిలీ

## 1100 కిలోమీటర్ల వద్ద టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు హామీ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం మరో మజిలీని విజయవంతంగా చేరుకుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలో యువగళం 1100 కిలోమీటర్ల దూరం పూర్తి చేసుకుంది. ప్రతి వంద కిలోమీటర్ల కు ఒక హామీ ఇస్తూ అందుకు గుర్తుగా శిలాఫలకం వేస్తున్న విషయం తెలిసిందే. ఆ క్రమంలోనే సోమవారం 1100 కిలోమీటర్ల మైలురాయి చేరుకోగానే గోనెగండ్ల మండలంలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అందుకు గుర్తుగా అక్కడ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు ద్వారా సుమారుగా 10 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని లోకేష్ వెల్లడించారు.



## రాజకీయ విమర్శలు కాదు... రైతుల కష్టాలు చూడండి



ఆంధ్రప్రదేశ్ లో అకాల వర్షాల కారణంగా రైతాంగం నష్టపోతుంటే ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదు. మంత్రులు కనీసం

Vలో

## పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి: కిమిడి

9లో




రేపు మీరు ఓడిపోతే మిమ్మల్ని కూడా బూతులు తిడతారేమో కదా సార్!

# చేనేత వ్యవస్థను దత్తత తీసుకుంటా

## నారా లోకేష్ హామీ



**చేనేత కార్మికునికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**గుర్తింపు కార్డులతో సంక్షేమ పథకాలు అందజేత**

**ఆప్కో బకాయిలు తీర్చి బలోపేతం చేస్తాం**

**పెన్షన్ పథకం పునరుద్ధరణ**

**ఈఎస్ఐ సేవల కోసం కేంద్రంతో సంప్రదింపులు**

**చేనేత కార్మికులతో నారా లోకేష్ ముఖాముఖి**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత వ్యవస్థను నేను దత్తత తీసుకుంటాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కు జీఎస్టీ లేకుండా రద్దు చేస్తా. మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. ప్రతి చేనేత కార్మికుడికి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చేనేత గుర్తింపు కార్డులు అందజేసి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టు రైతులకు ప్రభుత్వం పడ్డ బకాయిలు అన్ని చెల్లిస్తాం. చేనేత, పవర్ లూమ్ వస్త్రాలకు తేడా తెలిసేలా ప్రత్యేక లేబిలింగ్ వ్యవస్థ ను తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం రాళ్లదొడ్డిలో చేనేత కార్మికులతో లోకేష్ ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. జగన్ పాలనలో

Vలో

చైతన్యరథం

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా యువగళం



అరాచకపాలనపై పోరు సాగించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 86వరోజు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. గోనెగండ్లలో యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 1100 కి.మీ మైలురాయి చేరుకుంది. అధికారంలోకి వచ్చాక ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు ద్వారా సుమారుగా 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఎమ్మిగనూరు శివార్లనుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవునా జనం నీరాజనాలు పలికారు. పాదయాత్రకు బయలుదేరే ముందు క్యాంప్ సైట్ లో ఎమ్మిగనూరు న్యాయవాదులు యువనేతను కలిసి వినతిపత్రం సమర్పించారు.



ఎమ్మిగనూరు సబ్ స్టేషన్ వద్ద తారసపడిన కోసిగికి చెందిన వలసకూలీలతో యువనేత మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు. కడిమెట్ల శివార్లలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను యువనేత పరిశీలించి, రైతులను పరామర్శించారు. పొలంలో గొర్రెలు మేపుకుంటున్న గొర్రెల కాపర్లను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. బుడగజంగాలు, ముస్లింలు,



వికలాంగులు, ఎస్సీలు తదితరులు యువనేతను కలసి తమ సమస్యలు చెప్పకున్నారు. రాళ్లదొడ్డిలో మధ్యాహ్నం చేనేతలతో సమావేశమైన యువనేత వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. భోజన విరామానంతరం ప్రారంభమైన పాదయాత్ర గోనెగుండ్ల మీదుగా గాజులదిన్నె విడిది కేంద్రానికి చేరుకుంది.

**ప్రకృతి కన్నెర్ర జేసింది... ప్రభుత్వ పెద్దలు పత్తాలేరు!**

కడిమెట్ల శివారులో అకాలవర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించి, రైతును యువనేతను పరామర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పాదయాత్ర దారిలో ఏరైతును



కదిలించినా కష్టాలు, కన్నీళ్లే సమాధానంగా వస్తున్నాయి. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు ఘోరంగా దెబ్బతింటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. రెండెకరాల మొక్కజొన్న వేస్తే పెట్టుబడి రూ.50వేలు, కౌలు రూ.40వేలు కలిపి రూ.90వేలు పెట్టుబడి అయితే, ఇప్పటిదాకా రూ.9వేలు దిగుబడి వచ్చింది. అకాల వర్షాలకు ఏరువచ్చి, పంట కొట్టుకుపోతే



పట్టించుకునే నాథుడు లేడు. అన్నదాతల వద్దకు వచ్చి కనీసం స్వాంతన చేకూర్చలేని ప్రభుత్వం ఎందుకు జగన్మోహన్ రెడ్డీ అంటూ యువనేత ఆగ్రహం వ్యక్తంచేశారు.



**3బోర్లు ఫెయిలయ్యాయి... కూలీ పనులకు వెళ్తున్నా!**

**-బి.శివరాముడు, హెచ్.కైరవాడి**

నాకు రెండెకరాల పొలం ఉంది. సొంత డబ్బుతో రూ.80వేలు ఖర్చుపెట్టి 3బోర్లు వేశాను. బోర్లు ఫెయిలయ్యాయి. గత ఏడాది వేరుశనగ, పత్తివేశాను. నష్టం వచ్చింది. వ్యవసాయం చేయలేక నేను, నా భార్య కూలీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నాం. నాకు మట్టిమిద్దె ఉంది. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయలేదు. నేను వాల్మీకి కులానికి చెందిన వాడిని. ఏదైనా చిన్న వ్యాపారం చేసుకుందామంటే బిసి కార్పొరేషన్ ద్వారా ఎటువంటి రుణం ఇవ్వడం లేదు.

**ఉద్యోగం రాక వ్యవసాయం చేసుకుంటున్నా!**

**-రామానాయుడు, బి.అగ్రహారం**

కష్టపడి డిగ్రీ పూర్తిచేశాను. మూడేళ్లుగా ఉద్యోగాల కోసం ప్రయత్నించా. ఎటువంటి ఉద్యోగం దొరకలేదు. ప్రభుత్వం నుంచి జాబ్ నోటిఫికేషన్ లదు. దీంతో మా నాన్నతో కలిసి వ్యవసాయం చేసుకుంటున్నా. మాలాంటి వారికి ఉద్యోగం రావాలంటే మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలి.

**వ్యాపారం లాభసాటిగా లేదు**

**-కె.హాజీ, నారు వ్యాపారం, ఎమ్మిగనూరు**

నేను ఇంటర్ చదివి, ఉల్లినారు వ్యాపారంతో స్వయం ఉపాధి పొందుతున్నాను. ఉల్లిధరలు పడిపోవడంతో కొంతకాలంగా నారు కొనే వారు కరువయ్యారు. గతంలో వ్యాపారం బాగుండేది. నా తమ్ముడు బిబిఎ పూర్తిచదివాడు. లక్షరూపాయలు ఖర్చయితే రూ.10వేలు విద్యాదీవెన వచ్చింది. మా ప్రాంతంలో ఏవైనా పరిశ్రమలు ఏర్పాటుచేస్తే మా తమ్ముడిలాంటి చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి.

**వ్యాపారంలో నష్టాలు వచ్చి ఇల్లు అమ్మి చెల్లించా!**

**-బి.హనుమంతు, ఫెర్టిసైడ్స్ వ్యాపారి, ఎమ్మిగనూరు**

నేను యేటా రూ.80 లక్షలు విలువ చేసే పెస్టిసైడ్స్ వ్యాపారం చేస్తా. కానీ ఈ యేడాది బాగా నష్టాలు వచ్చాయి. రైతులకు సరిగ్గా ఆదాయం రాక, సకాలంలో చెల్లించకపోవడమే దానికి కారణం. దీంతో ఇల్లు రూ.11 లక్షలు అమ్మి కంపెనీ వాళ్లకు చెల్లించా. అప్పులు పెరగడంతో గుమస్తాను కూడా తొలగించా. వ్యాపారం జరిగినా..జరక్కపోయినా నెలకు రూ.8,500 అద్దె చెల్లించాల్సి వస్తోంది. నా కూతురు డీఎస్సీకి ప్రిపేర్ అవుతోంది. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు.

**జాబ్ నోటిఫికేషన్ కోసం మూడేళ్లుగా ఎదురు చూస్తున్నా!**

**-వంశీ, ఎమ్మిగనూరు**

నేను డిగ్రీ పూర్తి చేసి డీఎస్సీ చేశాను. వేలాదిరూపాయలు ఖర్చు పెట్టి ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యా. మూడేళ్లుగా నోటిఫికేషన్ రాకపోవడంతో పనికి వెళ్తున్నా. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉత్తీర్ణత సాధిస్తున్నాం కానీ..ఇంటర్వ్యూలో పోతోంది. పేద కుటుంబం నుండి వచ్చి అనేక ఇబ్బందులతో చదువుకుంటున్నాం. ప్రభుత్వం తరపున పేద విద్యార్థులకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**రాత్రి పడిన వర్షానికి ధాన్యం తడిసింది**

**-అయ్యప్ప, ఎర్రకోట**

రెండెకరాలలో వరి సాగు చేశాను. పది రోజుల క్రితం కోసి ఓదెలు పెట్టా. తడిసి కొన్ని మొలకులు కూడా వచ్చాయి. మొన్ననే ధాన్యం మిషను పట్టించి, కల్లంలో ఆరబెట్టా. రాత్రి మళ్లీ వర్షం వచ్చి ధాన్యం తడిసింది. రెండెకరాలకు కలిపి రూ.60 వేలు పెట్టుబడి అయింది. బస్తా వెయ్యికి కొంటున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనడం లేదు. గడ్డి రూ.8 వేల దాకా పలికేది. తడవడం వల్ల దాన్ని కూడా ఎవరూ కొనుగోలు చేయడం లేదు.



# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు పెంచుతాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు పెంచుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు తాలూకా విభిన్న ప్రతిభావంతుల హక్కులు, రిజర్వేషన్ల సాధన సమితి ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక విభిన్న ప్రతిభావంతులకు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు లేవు. విభిన్నప్రతిభావంతుల సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేయాలి. ప్రతిజిల్లాలో విభిన్న ప్రతిభావంతుల హెూం నిర్మించాలి. విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి షరతులు లేకుండా రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి.

విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ కు రూ.5వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి. విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేయాలి.



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ లో ఉన్న విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టులను, కాంట్రాక్టు ఉద్యోగాలను భర్తీ చేయాలి. విభిన్న ప్రతిభావంతులకు మ్యారేజి ఇన్సెంటివ్ గా రూ.3లక్షల రూపాయలు ఇవ్వాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులపై కనీసం సానుభూతి లేకుండా వ్యవహరిస్తోంది. సదరం సర్టిఫికెట్ ఉండి, పింఛన్ రానివారు లక్షల్లో ఉన్నారు. అర్హులైన అనేకమందికి వైసిపి ప్రభుత్వం సదరం సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది. 2016 విభిన్న ప్రతిభావంతులు, హక్కులు, పరరక్షణ చట్టం ప్రకారం 21రకాల వైకల్యాలను పరిగణనలోకి తీసుకొని సర్టిఫికెట్ల ఇచ్చి పెన్షన్లు అందజేస్తాం. అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేస్తాం. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం జిల్లాకలెక్టర్ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటుచేస్తాం. దివ్యాంగులకు స్వయం ఉపాధి పెంపొందించేలా కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేస్తాం. విభిన్న ప్రతిభావంతులు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేలా చర్యలు తీసుకుంటాం. వివిధ రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎటువంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు రుణాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పించి వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల ఎండిఓ ఆఫీసు వద్ద ఎర్రపాడు ముస్లిం సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

మా గ్రామంలో హజీరాబి అనే అమ్మాయిని అంత్యంత కిరాతకంగా చంపేశారు. నేటికీ ఈ కేసు విషయంలో ఎటువంటి చర్యలు లేవు. బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత కూడా ఇవ్వలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక హజీరాబీ కుటుంబానికి రూ.20లక్షలు ఆర్థికసాయం అందించాలి. కేసును సీబీఐతో విచారణ చేయించి న్యాయం చేపించాలి. వైసీపీ నాయకుడు టి.నసీరుద్దీన్ సర్వే నంబర్ 226, 227లో శ్మశానాన్ని ఆక్రమించాడు. మా మండలంలో మైనారిటీలకు షాదీఖానా నిర్మించాలి. వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసీపీ నాయకులు ఆక్రమించారు. మదర్సాను మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్ కబ్జాచేసి తన అనుచరులతో నడుపుతున్నాడు. మా నియోజకవర్గంలో ఉర్దూ కాలేజీ, శ్మశానం, ఈద్గాలు, షాదీఖానాలు ఏర్పాటు చేయాలి, అన్ని మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజమ్ లకు గౌరవవేతనాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వినతులపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ అధికారంలోకి వచ్చాక వేలకోట్ల రూపాయల వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసిపి నేతలు ఆక్రమించారు. ముస్లింల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తాం. హజీరాబిని అత్యంత పాశవికంగా హత్యచేస్తే ఇంతవరకు కనీసం తల్లిదండ్రులకు పోస్టుమార్టం రిపోర్టు ఇవ్వలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హాజీరాబీ హంతకులను కఠినంగా శిక్షిస్తాం. హాజీరాబీ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం. వైసిపి నేతలు ఆక్రమించిన శ్మశానవాటిక, మదర్సాలను స్వాధీనం చేసుకుంటాం. ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనాలు ఇస్తామని లోకేష్ వెల్లడించారు.



# పంచాయతీలలో బంజరుభూముల్లో గొర్రెలు మేపుకునే హక్కు

## నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయితీల పరిధిలో ఖాళీగా ఉన్న బంజరు భూముల్లో గొర్రెల మేపుకు హక్కు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం కడిమెట్ల శివార్లలో యువనేత లోకేష్ గొర్రెల కాపర్లను కలిసి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామలింగప్ప, వీరన్న, రామకృష్ణ, హనుమంతు మాట్లాడుతూ గొర్రెలు మేపుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లినపుడు చాలా గొర్రెలు చనిపోతున్నాయి. ఈ ప్రభుత్వంలో బీమా సౌకర్యం లేదు. గొర్రెలకు రోగాలు వచ్చి తక్కువరేటుకు అమ్మాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి మందులు ఇవ్వడంలేదు. కడిమెట్ల పరిధిలో ప్రభుత్వ భూములు ఉంటే వాటిని వైసిపి నేతలు కబ్జా చేశారు. పొలాల్లోకి వెళ్తుంటే రైతులు ఇబ్బంది పెడుతున్నారు. మాకు ప్రభుత్వ బంజరు భూములు కేటాయించాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. కులవృత్తిగా గొర్రెలు కాసుకుంటున్న కాపర్లపై వైసిపి ప్రభుత్వం నిర్దయగా వ్యవహరిస్తోంది. 22 గొర్రెలు ఒక యూనిట్ గా 75శాతం సబ్సిడీపై అందజేస్తాం. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10లక్షల బీమా ఇస్తాం. గొర్రెలకు ఇన్సూరెన్స్ సౌకర్యం, మందులు అందజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# బేడ,బుడగ జంగాల సమస్యకు శాశ్వత పరిష్కారం

## నారా లోకేష్

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బేడ, బుడగ జంగాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం కడిమెట్ల మహాలక్ష్మి కాటన్ మిల్లువద్ద బుడగ జంగాల సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. బేడ, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై జెసి శర్మ



కమిషన్ ఇచ్చిన నివేదికను ఆమోదించి, కేంద్రానికి పంపేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాలి. శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికపై కొన్ని కొన్ని సూచనలు చేస్తూ కేంద్రం ప్రస్తుత ప్రభుత్వానికి లేఖరాసింది. కాలయాపన చేయకుండా కేంద్రం అడిగిన వివరాలను తక్షణమే పంపేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాలి. సంచార జాతులమైన బేడ, బుడగ జంగాలకు న్యాయం చేయాలి. మా జీవితాలకు ఉరితాడుగా ఉన్న 2008నాటి జిఓ 144ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త జిఓ ఇచ్చి మాకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. కులాల మధ్య గొడవలు పెట్టి తమాషా చూడటం వైసిపి ప్రభుత్వానికి అలవాటుగా మారింది. బేడ,బుడగ జంగాల సమస్యపై చట్టసభల్లో వత్తిడి తెస్తాం, వెంటనే పరిష్కరించాల్సిందిగా రాష్ట్రప్రభుత్వానికి లేఖరాస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా న్యాయం చేస్తాం

### వాల్మీకిలకు నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గంజహళ్లిలోవాల్మీకి. బోయ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలి. మండల కేంద్రమైన గోనెగండ్లలో వాల్మీకులకు కమ్యూనిటీ హాలు నిర్మించాలి. వాల్మీకులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి. వాల్మీకుల జీవనానికి ఎటువంటి కుల, చేతి వృత్తి లేదు. మా జీవనోపాధికి స్వయం ఉపాధి రుణాలిప్పించి ఆదుకోవాలి. వాల్మీకి కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించాలి. నిరుపేద వాల్మీకులకు భూ వసతి కల్పించాలి. గోనెగండ్లలో వాల్మీకి ఆలయం ఒక ఎకరా విస్తీర్ణములో ఉన్నది. ఈ ఆలయానికి ప్రహారిగోడను నిర్మించి. అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి. పొట్టకూటికోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళే వాల్మీకులపై బనాయించిన తప్పుడు కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అసంబద్ధమైన తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించింది. గోనెగుండ్లలో కమ్యూనిటీ హాలు నిర్మించి, శ్మశాన వాటికకు స్థలం కేటాయిస్తాం. గోనెగుండ్లలో వాల్మీకిల ఆలయానికి ప్రహారీగోడ నిర్మించి రక్షణ కల్పిస్తాం. వాల్మీకిలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## మాదిగల సామాజిక న్యాయానికి కట్టుబడి వున్నాం

### నారా లోకేష్ వెల్లడి

ఎస్సీ వర్గీకరణ అంశంపై మాదిగల సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగుండ్ల ఎస్సీ (మాదిగ) కాలనీ వాసులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. పలుచోట్ల ఎస్సీలకు కొండలు, గుట్టలపై పట్టాలు ఇచ్చారు. దీనివల్ల మరుగుదొడ్లు నిర్మించుకోవడం సాధ్యం కావడం లేదు. అటువంటి చోట్ల ప్రభుత్వమే మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలి. శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి. వైసిపి ప్రభుత్వం వచ్చాక కులాంతర వివాహాలకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు. టిడిపి ప్రభుత్వం వచ్చాక గతంలో మాదిరిగా అందజేయండి. వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించండి. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పేదలకు ఉపయోగపడే అన్నక్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలి. ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాకు న్యాయం చేయండి. దళితులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కోర్టుల్లో పెండింగ్ ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు చెందాల్సిన రూ.28,147 కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని ద్రోహం చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ అరాచకాన్ని ప్రశ్నించిన దళితులపై దాడులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. దళిత డాక్టర్లు సుధాకర్, అచ్చెన్నను అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. ఇసుక అవినీతిపై ప్రశ్నించిన వరప్రసాద్ కు శిరోముండనం చేసి అవమానించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితుల కోసం గత ప్రభుత్వం అమలుచేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ప్రకృతి కన్నెర్ర జేసింది... ప్రభుత్వ పెద్దలు పత్తాలేరు!

పాదయాత్ర దారిలో ఏరైతును కదిలించినా కష్టాలు, కన్నీళ్లే సమాధానంగా వస్తున్నాయి. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు ఘోరంగా దెబ్బతింటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పాదయాత్ర దారిలో కడిమెట్ల శివారులో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించి, రైతును పరామర్శించాను. రెండెకరాల మొక్కజొన్న వేస్తే పెట్టుబడి రూ.50వేలు, కౌలు రూ.40వేలు కలిపి రూ.90వేలు పెట్టుబడి అయితే, ఇప్పటిదాకా రూ.9వేలు దిగుబడి వచ్చింది. అకాల వర్షాలకు ఏరువచ్చి పంట కొట్టుకుపోతే పట్టించుకునే నాథుడు లేడు. అన్నదాతల వద్దకు వచ్చి కనీసం స్వాంతన చేకూర్చలేని ప్రభుత్వం ఎందుకు జగన్మోహన్ రెడ్డీ?





## ఎమ్మిగనూరు లో నూతన కోర్టు భవన నిర్మాణం

### పరిశీలనకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే ఎమ్మిగనూరులో నూతన కోర్టు భవనం నిర్మించే అంశాన్ని పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఎమ్మిగనూరులో న్యాయవాదులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మిగనూరు కోర్టులో కక్షిదారులకు మంచినీరు, టాయ్ లెట్ సౌకర్యాలు కూడా లేవు. ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సుమారు 4వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటుచేయాలి. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థలో ఉన్నందున కొత్త కోర్టు భవనాన్ని నిర్మించాలి. గోనెగుండ్ల మండలాన్ని ఎమ్మిగనూరు జూనియర్ జడ్జి కోర్టు పరిధిలోకి తేవాలి. ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ పరిధిలోని న్యాయవాదులు, గుమాస్తాలకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు అందజేయాలి వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక న్యాయవాదులు, న్యాయస్థానాలపై కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టులోనే కనీసం టీ దొరకడం లేదని ఒక న్యాయమూర్తి వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనం. గోనెగుండ్ల మండలాన్ని ఎమ్మిగనూరు కోర్టు పరిధిలోకి తీసుకొచ్చే అంశం పై కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మిగనూరు న్యాయవాదులు, గుమాస్తాలకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు అందజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ముస్లిం ఉపకులాలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక మళ్లీ మళ్లీ సమస్యలు తలెత్తకుండా ఖురేషిలతో సహా ఇతర ముస్లిం ఉపకులాలకు సంబంధించి ప్రత్యేక జిఓ ఇచ్చి శాశ్వత కులధృవీకరణ పత్రాలు జారీచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం కడిమెట్ల ఫక్రీ సాదర్ చౌక్ లో ఎమ్మిగనూరు ఇస్లాం ముస్లిం ఖురేషీ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏపీ ప్రభుత్వం 2016, ఏప్రిల్ 6వ తేదీన జస్టిస్ వి.ఈశ్వరయ్య కమిషన్ ఓబీసీ సీరియల్ నెం.62-ఏలో ముస్లిం ఖురేషీ అని చేర్చారు. ద గెజిట్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ 11/08/2016 (ఓల్డ్ సీరియల్ నెం.62) ప్రకారం కటిక, ఖురేషీలను ఓబీసీలుగా భారత ప్రభుత్వం గుర్తించింది. ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర్ రెడ్డి గతంలో మాకు ఓబీసీ సర్టిఫికెట్లు అందించారు. ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఓబీసీ సర్టిఫికెట్లు జారీ కావడం లేదు. కటిక, ఖురేషీ అనే పదాలను అడ్డుపెట్టి అధికారులు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కటిక/ఖురేషీలను ఓబిసిలుగా పరిగణిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, జిఓ విడుదలచేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీలను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. వివిధ రకాల సాకులు చూపి క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వడంలోనూ వైసీపీ ప్రభుత్వం మైనారిటీలను ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు.

## అధికారంలోకి రాగానే తుంగభద్ర ఎల్ ఎల్ సి కెనాల్ ఆధునీకరణ

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే తుంగభద్ర ఎల్ఎల్ సి కెనాల్ ఆధునీకరణ పనులు చేపట్టి సాగు, తాగునీటి సమస్యను నివారిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం గోనెగండ్లలో టిడిపి నాయకులు, కార్యకర్తలు నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికారు. నారా లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాలపైకి ఎక్కిన చూశారు. తనని కలవడానికి వచ్చిన వారందరితో ఫోటోలు దిగుతూ వారి వద్ద ఆగి లోకేష్ సమస్యలు తెలుసుకున్నారు. గోనెగండ్ల గ్రామానికి 4రోజులకు ఒకసారి తాగునీరు వస్తోంది. దీంతో తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నాం. గత ప్రభుత్వంలో ఆర్ డిఎస్ కుడికాల్వ పనులు ప్రారంభిస్తే, ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. తుంగభద్ర ప్రాజెక్టుపైన కర్నాటక అప్పర్ భద్ర కడుతున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు అందజేయకపోవడం సిగ్గుచేటు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.1986 కోట్లతో ప్రారంభించిన ఆర్ డిఎస్ కుడికాల్వ పనులను అధికారం చేపట్టాక మేమే పూర్తిచేస్తామని వెల్లడించారు.

చైతన్యరథం

# చేనేత వ్యవస్థను దత్తత తీసుకుంటా

(మొదటి పేజి తరువాయి)

చేనేత కార్మికులు నరకం అనుభవిస్తున్నారు. టిడిపి హయాంలో మాకు ఆదరణ పథకంలో పనిముట్లు అందజేశారు. వైసిపి పాలనలో మాకు ఎటువంటి సహకారం ఇవ్వడం లేదు.టిడిపి హయాంలో టెక్స్‌టైల్స్ పార్క్ నిర్మాణం కోసం భూమి కేటాయించారు. వైసిపి ప్రభుత్వం ఆ కంపెనీ రాకుండా ఆపేసింది. టిడిపి అధికారంలోకి వస్తే టెక్స్‌టైల్స్ కంపెనీ ఏర్పాటు చెయ్యాలి. ఎమ్మిగనూరులో చేనేత క్లస్టర్ ఏర్పాటు చెయ్యాలి. చేనేతకు 5 శాతం జీఎస్టీ విధించడం వలన పెను భారం పడుతుంది. ఎమ్మిగనూరులో చేనేత కార్మికుల కోసం సొమప్ప కేటాయించిన 24 ఎకరాల భూమిని వైసిపి ఎమ్మెల్యే కబ్జా చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ఆ భూమిని చేనేత కార్మికులకు కేటాయించాలి. వర్షాకాలంలో పనులు లేక అనేక ఇబ్బందులు పెడుతున్నాం. చేనేత కార్మికులుగా గుర్తింపు కార్డులు వైసిపి ప్రభుత్వం అందించడం లేదు. టిడిపి హయాంలో 2 వేలు ఉన్న పట్టు వైసిపి పాలనలో 6 వేలకు చేరింది. అన్ని ముడి సరుకుల రేట్లు పెరిగిపోయాయి. పవర్ లూమ్, చేనేత కు తేడా తెలిసేలా ప్రత్యేకంగా లేబిలింగ్ వెయ్యాలి. చేనేత కార్మికులకు ఈఎస్ఐ వైద్య సేవలు వర్తించేలా చర్యలు తీసుకోవాలి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. లోకేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు లో టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు చేసి 10 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎమ్మిగనూరులో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. ఆత్మహత్య చేసుకున్న ప్రతి చేనేత కార్మికుడి కుటుంబాన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లు కామన్ వర్కింగ్ షెడ్లు ఏర్పాటు చేస్తాం. ఆప్కోను జగన్ ప్రభుత్వం బ్రష్టు పట్టించింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆప్కో బకాయిలు తీర్చి బలోపేతం చేస్తాం. చేనేతకు పుట్టినిల్లు ఎమ్మిగనూరు. ఎమ్మిగనూరు చేనేతకు గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి సోమప్ప గారు. ప్రభుత్వ సహకారం లేక చేనేత ను వదులుకొని ఎంతో మంది ఇతర పనులు చేసుకొని జీవిస్తున్నారు. టిడిపి హయాంలో చేనేత కార్మికులను అన్ని విధాలా ఆదుకున్నాం. యార్న్, కలర్, కెమికల్స్ అన్ని సబ్సిడీలో అందించాం. రూ.111 కోట్లు చేనేత



రుణాలు మాఫీ చేసాం. ఆదరణ పథకంలో మగ్గం తో సహా ఇతర పనిముట్లు అందజేసాం. వర్షాకాలం లో చేనేత కార్మికులకు 8వేల రూపాయిల భృతి ఇచ్చి ఆదుకున్నాం. ఒక్కో కార్మికుడికి టిడిపి హయాంలో ఏడాదికి రూ.50 వేలు సాయం అందేది. ఇప్పుడు సొంత మగ్గం ఉన్న వారికే నేతన్న నేస్తం అంటూ కేవలం 10 శాతం మందికి మాత్రమే రూ.24 వేలు ఇచ్చి జగన్ చేతులు దులుపుకున్నారు. టిడిపి హయాంలో సొంత మగ్గాలు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు ఇచ్చాం. జగన్ చేనేత రంగాన్ని కోలుకోలేని దెబ్బతీశారు. ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న ఒక్క చేనేత కార్మికుడి కుటుంబాన్ని కూడా జగన్ ప్రభుత్వం ఆదుకోలేదు. టిడిపి హయాంలో చేనేత కార్మికులకు అమలు చేసిన పెన్షన్ కార్యక్రమాన్ని వైసిపి ప్రభుత్వం ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పథకాన్ని మళ్ళీ అమలు చేస్తాం. ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకొని మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. చేనేత వ్యవస్థలో పనిచేసే అన్ని రకాల కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. ఈఎస్ఐ వైద్య సేవలు అందించేలా కేంద్రంతో సంప్రదింపులు చేస్తాం. చేనేతలను ఆర్థికంగానూ. రాజకీయంగానూ ఆదుకొనే బాధ్యత నాది. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రతిపక్షంలో ఉన్నా చేనేత కుటుంబాలను ఆదుకుంది టిడిపియే నని లోకేష్ వివరించారు.

## యువగళం జైత్రయాత్రలో మరో మజిలీ



(మొదటి పేజి తరువాయి)

ప్రస్తావించారు. మొదటి తలపై ఎ 1 ఖైదీ 6093, రెండవ దానిపై బాబాయి హంతకుడు .. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య. మూడవ తలపై భూ మాఫియా, నాలుగవ తలపై లిక్కర్ మాఫియా, 5వ తలపై మైనింగ్ మాఫియా. 6వ తలపై రైతు వ్యతిరేకి, 7 వ తలపై పేదల వ్యతిరేకి (రాబందు), 8 వ తలపై కీచకుడు (స్త్రీ వ్యతిరేకి), 9 వ తలపై భస్మాసురుడు, 10 వ తలపై అబద్ధాలకోరు అనే నినాదాలు రాసి ప్రదర్శించారు. రాష్ట్రంలో జగనాసురుడి పాలన సాగుతున్నది అని వారు విమర్శించారు. మోడరన్ డే 10 తలల రావణాసురుడు, అవినీతి, నేర రాక్షసుడు జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించాడు, అంటూ టిడిపి శ్రేణులు ధ్వజమెత్తాయి. అధికార అండ చూసుకొని ఎక్కువమంది ఎమ్మెల్యే లు పిల్ల రాక్షసుల్లా తయారయ్యారని విమర్శించారు. రాజమండ్రీ లో టిడిపి నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసు లను అరెస్ట్ చేయటం, సినీ హీరో రజనీకాంత్ పై అవాకులు, చవాకులు మాట్లాడం పైన సైతం టిడిపి శ్రేణులు విరుచుకుపడ్డాయి. ఎన్నికలు ఏ క్షణాన జరిగినా పదితలల వైసీపీ పాలన అంతం కావాలని టిడిపి శ్రేణులు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమం సందర్భంగా పలు చోట్ల ఉద్రిక్తతలు తలెత్తాయి. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, పోలీసులకు మధ్య పలు చోట్ల వాగ్వివాదం చోటుచేసుకున్నది.



## రాజకీయ విమర్శలు కాదు... రైతుల కష్టాలు చూడండి

(మొదటి పేజి తరువాయి)

ఒక్క చోట కూడా రైతుల దగ్గరకు. పొలాల్లోకి వెళ్లడం లేదు. అన్నదాత కష్టం పై కనీసం ఆరా తీయడం లేదు. ఇక సీఎం సంగతి సరేసరి.రజనీకాంత్ ను తిట్టే పని కాదు.. ధాన్యం రైతుల కష్టాలు చూడండి.... పవన్ కళ్యాణ్ ను ఆడిపోసుకోవడం కాదు...మిర్చి రైతుల బాధలు వినండి... ప్రతిపక్ష నేతల అరెస్టులు, దాడులు కాదు...పొలంలో అన్నదాతల దుస్థితిపై దృష్టి పెట్టండి. కర్షకులకు భరోసా ఇవ్వండి...ప్రభుత్వం నుంచి తగిన సాయం చేయండి.







# రజనీకాంత్‌పై దూషణలా, జగన్ క్షమాపణ చెప్పాలి: వర్ల రామయ్య డిమాండ్

జగన్మోహన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం అర్థంపర్థం లేకుండా, వింతపోకడలకు పోతోందని, తాగు బోతులు, గంజాయి సేవించిన వారిలా ప్రభుత్వంలోని వారు మాట్లాడటం బాధాకరమని, సభ్య సమాజం ఏమనుకుంటుందో అనేఆలోచన లేకుండా అధికారంలో ఉన్నవారు మాట్లాడటం సరైనవిధానం కాదని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య అభిప్రాయపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడాతూ రజనీకాంత్ విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే వైసీపీ, జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడలేదు. "ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మొన్న 28వ తేదీన జరిగిన కార్యక్రమానికి నిర్వాహకులు ముఖ్య అతిథిగా తమిళసూపర్ స్టార్, ప్రముఖ నటులు రజనీకాంత్‌ను ఆహ్వానించారు. ఆయన కార్యక్రమంలో స్వర్గీయ ఎన్టీఆర్ గురించి, చంద్రబాబుగారి గురించి మాట్లా డినదానిపై ఉచ్ఛనీచాలు లేని వారితో మాట్లాడిస్తారా ముఖ్యమంత్రి? మాజీ మంత్రి కొడాలినాని, మంత్రి రోజాలతో నోటికొచ్చినట్టు మాట్లాడిస్తారా? ప్రభుత్వ వ్యవహారశైలి, మీ నాయకుడి అవినీతి గురించి, ఆయన జైలుకెళ్లిన దానిగురించి, బాబాయ్ హత్యగురించి ఏమైనా రజనీకాంత్ మాట్లాడారా సజ్జలా? రజనీకాంత్ మాటలపై ప్రభుత్వానికి ఎందుకంత ఉక్రోషం పొడుచుకొచ్చింది? రజనీకాంత్ విజ్ఞత కలిగిన వారు కాబట్టే, ఎక్కడా వైసీపీ గురించి, జగన్మోహన్ రెడ్డి గురించి, ఆయన పాలన గురించి మాట్లాడలేదు. ఎదుటివారిని గౌరవించాలన్న సంస్కారం, ఆలోచన ముఖ్యమంత్రిగారికి, ఆయనపార్టీలోని వారికి లేదు. చంద్రబాబు నాయకత్వం, ఆయన దార్శనికత, ముందుచూపుని ప్రస్తావిస్తూ, ఆయన హైదరాబాద్‌లో నిర్మించిన హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయం, ఇతరత్రా అభివృద్ధి కార్య క్రమాల గురించి రజనీకాంత్ మాట్లాడితే వైసీపీవారికి, మంత్రులకు ఎందుకు అంతనొప్పి అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి రోజాకి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. బూతులు మాట్లాడే వ్యక్తి అంటే సజ్జల రాసిచ్చింది చదువుతాడు. మంత్రి రోజాకి ఎక్కడ ఆలోచన లేదా? ఎదు టివారిని గౌరవించాలన్న ఆలోచన ముఖ్యమంత్రికికానీ, ఆయన పార్టీవారికి గానీ ఎందుకు లేదు? రజనీకాంత్‌ను నిందించాల్సిన అవసరం ఏమొచ్చింది మీకు? రజనీకాంత్ వ్యాఖ్యలపై సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి రోజా చర్చకువస్తారా? తమిళంలో నటించిన రోజాకు, రజనీ కాంత్ ఎంతగొప్పనటుడో తెలియదా? తమిళప్రజలు మెచ్చిన నటుడిని ఉద్దేశించి, ఇష్టానుసారం



మాట్లాడతారా? మంత్రి రోజా, రజనీకాంత్ ను అన్నమాటలు తమిళప్రజలకుతెలిస్తే ఆమె పరిస్థితి ఏమిటి? మంత్రి రోజా టీడీపీలో తెలుగుమహిళ అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు, రాజ మహేంద్రవరంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సభనిర్వహిస్తుంటే, ఆయన్ని ఉద్దేశించి, "నువ్వు మగాడివైతే, నీకు మూతిమీద మీసముంటే" అంటూ ఏదేదో మాట్లాడింది . ఆ సందర్భంలో రోజా మాట్లాడినదానిపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆమెను ఏమిటా మాటలు అని వారించారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నా, అప్పటి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రాజశేఖర్ రెడ్డిని గౌరవించారు. తనపార్టీలోఉన్న రోజాను వారించారు. అదీ చంద్రబాబు విజ్ఞత అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే తమిళసూపర్ స్టార్ రజనీకాంత్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమ వేదికను రాజకీయ వేదికగా ఉపయోగించు కొని, తనపార్టీ వారితో ఇష్టాను సారం మాట్లాడించినందుకు తెలుగువారికి కూడా క్షమాపణ చెప్పాలి. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కార్యక్రమంలో నటుడు రజనీకాంత్ మాట్లాడినవన్నీ అక్షరస త్యాలే. తనపార్టీవారితో, ప్రభుత్వంలోని వారితో రజనీకాంత్‌ని ఉద్దేశించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడించినందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి తక్షణమే తమిళసూపర్ స్టార్‌కు బహిరంగక్షమాపణలు చెప్పాలి. ఎన్టీఆర్ వంటి మహానుభావుడి శతజయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని రాజకీయకోణంలో చూసినందుకు తెలుగు వారికి కూడా ముఖ్యమంత్రిగారు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే తెలుగు, తమిళ ప్రజల ఆగ్రహానికి జగన్మోహన్ రెడ్డి గురవుతారు. రోజా, కొడాలినాని ఇచ్చే సర్టిఫికెట్స్ కోసం ఎన్టీఆర్ శతజ యంతి సభ నిర్వహించారా? జగన్మోహన్‌రెడ్డి పరిపాలన మాకొద్దు అంటూ రాష్ట్రప్రజలు ఆయ నపై, ఆయన ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారు. తనపరిపాలనా రథం రివర్స్‌లో నడుస్తోంది అని ముఖ్యమంత్రికి అర్థమైంది. అందుకే తన, పర బేధాల్లేకుండా అందరినీ తనపార్టీ వారితో తిట్టిస్తున్నారు. నిన్నశ్రీకాకుళంలో మంత్రిధర్మాన మీ పార్టీకి ప్రజలఓట్లు పడవని చెప్పకనే చెప్పారుగా ముఖ్యమంత్రి, తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ను మీ పార్టీ, ప్రభుత్వంలోని వారు కించపరచడం వల్ల రెండురాష్ట్రాల మధ్య వైషమ్యాలు రేకెత్తే ప్రమాద ముందని ముఖ్యమంత్రి గ్రహించాలి. చంద్రబాబుకి, జగన్‌కి ఎక్కడా సారూప్యత లేదు, ఉండబోదు. టోనీ బ్లెయర్‌ను బ్రిటన్ ప్రధాని హోదాలో రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది. బిల్ క్లింటన్, బిల్ గేట్స్ వంటి వారు చంద్రబాబు విజన్ ను కొనియాడారు. దేశప్రధానిగా వాజ్ పేయ్ చంద్రబాబు లాంటి నాయకుడు దేశానికి అవసరమన్నారు. అదీ చంద్రబాబు ఘనత. అలా ఎవరైనా జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడైనా మెచ్చుకున్నారా? ఏమని మెచ్చుకుంటారు? ఏం చేశారని మెచ్చుకుంటారు? జగన్‌కు, చంద్రబాబుకి ఎక్కడా సారూప్యతే లేదు. ఇక ముందు ఉండబోదు. దళితులకు జగన్మోహన్ రెడ్డి ఏం ఒరగబెట్టాడని, దళితసంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. సొంతపత్రిక, టీవీ చేతిలో ఉన్నాయని మీగొప్పలు మీరు చెప్పుకోవడం కాదు ముఖ్యమంత్రి, మీరుచేసిన మంచిని ప్రజలుచెప్పాలన్నారు. మీరు, మీ ప్రభుత్వం దళితులకు ఏం చేసిందని దళిత సంక్షేమంలో ఏపీ దేశంలోనే అ గ్రగామిగా ఉంది? ఎస్సీ కార్పొరేషన్ లేదు, విదేశీ విద్య పథకం లేదు, చంద్రబాబు దళితులకు పెట్టిన 28పథకాల్ని తొలగించారు. ఏం చేశారని దళిత సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామిగా ఉంది. ఇలా అబద్ధాలు, అసత్యాలు ఎన్నాళ్లు వండివా రుస్తారు ముఖ్యమంత్రి? మీరు ఫ్రస్టేషన్లో ఉన్నారు. కాబట్టే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు తీసేసి, విదేశీవిద్య పథకానికి మీపేరు పెట్టుకున్నారా ముఖ్యమంత్రి ? మీరు ఏంచేస్తున్నా ప్రభుత్వంలోని దళితమంత్రులు నోరెత్తరని ప్రశ్నించారు. సీతకొండ పేరుని వైఎస్సార్ వ్యూపాయింట్‌గా మార్చడం ఏమిటి? మీ తండ్రి తన అధికా రాన్ని ఉపయోగించి, మిమ్మల్ని భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన రాజకీయ నేతను చేశారు. ఎలాచేశారు.. అవినీతి, అధికారదుర్వినియోగం ఉపయోగించికాదా? మీపై ఉన్న అవి నీతికేసుల్లో సీబీఐ వేసిన ఛార్జ్ షీట్లలో మీతండ్రిగారి పేరు చేర్చలేదా? జగన్మోహన్ రెడ్డి తక్షణమే సీతకొండపేరుని యథావిథిగా కొనసాగించాలి. అలానే టీడీపీప్రభుత్వం తీసుకొచ్చిన విదేశీవిద్య పథకానికి అంబేద్కర్ గారి పేరే పెట్టాలి." అని రామయ్య డిమాండ్ చేశారు.

## ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం పత్రికల బాధ్యత

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య -



నిజాలు నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తున్న పత్రిక ప్రజాకాంక్ష అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. ప్రముఖ తెలుగుదేశం పార్టీ అభిమాని, దళిత రచయిత వెంకయ్య రచించిన ప్రజాకాంక్ష మాస పత్రికను టీడీపీ జాతీయ కార్యాలయంలో వర్ల రామయ్య ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాకాంక్ష పత్రిక వారపత్రిక నుంచి దిన పత్రిక వరకు ఎదిగి నిజాయితీగా వార్తలు ప్రచురించుతూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపుతు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి పనిచేస్తున్న పత్రిక ప్రజాకాంక్ష అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్న ఈ పత్రికను ప్రజలందరూ ఆదరించాలని నిజాయితీగా పనిచేసే వారికి అండగా ఉండాలని కోరారు. దళిత, గిరిజన మైనారిటీ బహుజన, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయకుండా వారికి తీవ్ర అన్యాయం చేస్తూ, వారి పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న వైసీపీ ప్రభుత్వ మొండి వైఖరిని తప్పుపడుతూ, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పని చేయాలని సూచించారు. ప్రజాకాంక్ష పత్రికకు తన వంతు అండదండలు ఇస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాకాంక్ష జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వెంకయ్య, తెలుగుదేశం పార్టీ హెచ్ఆర్డి సభ్యులు ఎస్సీ సాహెబ్,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఎస్సీ సెల్ నాయకులు గరికపూడి ప్రసాద్, వైకుంఠపురం సర్పంచి విటల్ రావు, నండూరి వెంకట్రావు, మొరంపూడి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో తారస్థాయికి జగన్ ముఠా అరాచకాలు: అచ్చెన్నాయుడు



సీఎం సొంత నియోజకవర్గం పులి వెందులలో వైసీపీ నేతల అరాచకాలు తారాస్థాయికి చేరాయి. భూములు కబ్జా చేయడమే కాక బాధితులకు అండగా నిలబడిన వారిపై అక్రమ కేసులా? పులివెందుల నియోజకవర్గం చక్రాయ పేట మండలం నాగలగుట్టపల్లెలో కోర్టు వివాదంలో ఉన్న భూమిని వైసీపీ నేత సుబ్బయ్య కబ్జా చేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. భాధితుల తరపున వెళ్లి అన్యాయాన్ని ప్రశ్నించినందుకు బి.టెక్ రవి, టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెడతారా? పులిందులలో వైసీపీ కూసాలు కదులున్నాయన్న భయంతోనే బి.టెక్ రవిపై వేధింపులకు పాల్పడుతున్నారు. కోర్టు వివాదంలో ఉన్న భూమిని కబ్జా చేసి వెంచర్ వేసే హక్కు వైసీపీ నేతలకు ఎవరిచ్చారు? సొంత నియోజకర్గంలో పేదల భూములు కబ్జాకు గురవుతుంటే జగన్ రెడ్డి ఏం చేస్తున్నారు? జగన్ రెడ్డికి వీటిలో వాటాలున్నాయా? లేకుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. పోలీసులు కబ్జాదారులపై చర్యలు చేపట్టి బి.టెక్ రవితో పాటు టీడీపీ నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని కోరారు.

చైతన్యరథం

# గుడివాడ ముఠా థాయ్ లాండ్ కేంద్రంగా కేసినో కార్యకలాపాలు:

**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ -**



లక్షలాదిప్రజల సమక్షంలో గుడివాడ నడిబొడ్డున గతంలో నిర్వహించిన జూదక్రీడ కేసినో గురించి, అక్కడ జరిగిన లావాదేవీలగురించి అందరికీతెలిసిందేనని, దానివెనకున్న సూత్రధారుల, పాత్రధారులెవరనేది ఆనాడే టీడీపీ ఆధారాలతో సహాబయటపెట్టిందని, మనీలాండరిం గ్ ద్వారా కొన్నికోట్లు చేతులమారిన ఆ వ్యవహారాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దృష్టికి కూడా తీసుకెళ్లడంజరిగిందని, ఆ కేసినో ముఠా పాపం నేడుపండిందని, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడాతూ "గుడివాడ కేసినో ముఠా అమాయకుల నుంచి కొన్నికోట్లు దండుకున్న వ్యవహారంపై తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు చర్యలుతీసుకోమని డిమాండ్ చేసినా, కేంద్రదర్యాప్తు సంస్థలు సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, అప్పట్లో ఎలాం టిచర్యలు తీసుకోలేదు. కానీ థాయ్ లాండ్ లోని పటాయానగర సమీపంలో ఆసియా పటాయ హొటల్‌లో గుడివాడ కేసినో ముఠా పట్టుబడింది. అక్కడ ఇల్లీగల్‌గా నడుపుతున్న కేసినో కేంద్రంపై స్థానిక పోలీసు అధికారి కంపోల్ లీలాప్రపోర్న్ నేతృత్వంలో పోలీసులు దాడులు చేశారు. కొందరు భారతీయులతో పాటు, నిర్వాహకుల్ని కూడా అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన కథనాలు అక్కడి మీడియాలో ఫోటోలతో సహా ప్రముఖంగా వచ్చాయన్నారు. (థాయ్‌లాండ్‌లోని ప్రముఖ మీడియా సంస్థ బ్యాంకాక్ పోస్ట్ విడుదల చేసిన ఫోటోలను పట్టాభిరామ్ విలేకరులకు ప్రదర్శించారు.) చికోటి ప్రవీణ్, కొడాలినాని, వల్లభనేని వంశీల ధనదాహం, ముఖ్యమంత్రి కమీషన్ల కక్కుర్తితో వందలాది భారతీయులు జైళ్లలో మగ్గాల్సిన దుస్థితి. గుడివాడ కేంద్రంగా ప్రజలసొమ్ము దోచుకున్న చికోటి ప్రవీణ్, కొడాలినాని, వల్లభనేని వంశీలు, వారి గ్యాంగ్ థాయ్ లాండ్ కేంద్రంగా, అక్కడి చట్టాలకు విరుద్ధంగా కేసినో కార్యకల పాలకు తెరలేపింది. థాయ్ లాండ్ గ్యాంబ్లింగ్ యాక్ట్ ప్రకారం వారికి కఠినమైన శిక్షలుపడే అవకాశముంది. 3నెలల నుంచి 3ఏళ్లవరకు కఠినశిక్షలు పడతాయని థాయ్ లాండ్ గ్యాంబ్లింగ్ యాక్ట్ చెబుతోంది. భారతదేశచరిత్రలో ఎప్పుడూ పరాయిదేశంలో ఇంతమంది భారతీ యులు ఇల్లీగల్ యాక్టివిటీలో పట్టుబడిందిలేదు. క నీ చికోటి ప్రవీణ్, కొడాలినాని, వల్లభనేని వంశీల ధనదాహంతో వందలమంది భారతీయులు, ఒక ఇల్లీగల్ యాక్టివిటీలో థాయ్ లాండ్‌లో పట్టుబడటం దేశానికి తలవంపులు కాదా? భారతీయులు మూడేళ్లపాటు థాయ్ లాండ్ జైళ్లలో మగ్గిపోతుంటే, వారికుటుంబాల పరిస్థితి, భవిష్యత్ ఏమిటనేది ఎప్పుడైనా ఈ గుడివాడ కేసినోముఠా ఆలోచించిందా? గతంలో చంద్రబాబు హయాంలో ఏపీ నుంచి పారిశ్రామికవేత్తల బృందం, అధికారుల బృందం విదేశాలకు వెళ్లేవి. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో కేసినో బృందాలు, గ్యాంబ్లర్లు విదేశాలకు వెళ్లి ఇటువంటి అనైతిక కార్యకలాపాలతో దేశం, రాష్ట్రం పరువుతీస్తున్నారు. థాయ్ లాండ్ లో కేసినో ముఠాపై దాడిచేసినప్పుడు అక్కడి పోలీసులు రూ.20కోట్ల విలువైన గ్యాంబ్లింగ్ చిప్స్‌ను సీజ్ చేశారు. రూ.100కోట్ల విలువైన క్యాష్ లెడ్జర్లు, 100మంది గ్యాంబర్ల ను, చికోటి ప్రవీణ్‌ను పట్టుకున్నారు. ఇదంతా ఒక్కరాత్రిలో పట్టుబడిన సొమ్మేనని అక్కడి పోలీసులు చెప్పారు. చోన్ బురి పోలీస్ మేజర్ జనరల్ క్యాంపోల్ లీలాప్రపరాన్ ఈ వివరాలు వెల్లడించారు. ఈ ఘటన రాష్ట్రానికి ఎంత అవమానకరమో ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో మనరాష్ట్రం నుంచి చంద్రబాబు నాయకత్వంలో పారిశ్రామికవేత్తల బృందం ఫలా నా దేశాలకు వెళ్లిందని, ఫలానా దేశప్రభుత్వాలతో చర్చించిందని, ఆయాదేశాలతో వ్యాపార సంబంధాలు మనరాష్ట్రానికి, ఇక్కడి యువతకు మేలుచేస్తాయనే వార్తల్ని చదివేవాళ్లం. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏపీ నుంచి వచ్చిన కేసినో ముఠాలు, గ్యాంబర్లు పట్టుబడ్డారని చెప్పుకోవాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితి ఉత్పన్నమవ్వడానికి కారణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంకాదా అని ప్రశ్నించారు. గుడివాడలో కేసినో నిర్వహించిన నాడే ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని ఉంటే, నేడు థాయ్ లాండ్ కేంద్రంగా ఏపీ పరువు, ప్రతిష్టలు మంటగలిసేవా? గుడివాడలో ఎప్పుడైతే కేసినో నిర్వహించారో, అప్పుడే దాని నిర్వాహకులు, తెరవెనకున్న సూత్రధారులు, పాత్రధారుల్ని అరెస్ట్ చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు రామయ్య హెచ్చరించారు. గుడివాడ కేసినో ఘటనపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దృష్టిపెట్టాలని కోరడం జరిగిందన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇక్కడ కేసినో జరిగినప్పుడే జగన్ ప్రభుత్వం చర్యలుతీసుకొని ఉంటే, ఆయన ముఠా నేడు థాయ్ లాండ్ లో ఇలా బరితెగించేదా? భారతీయులు మూడేళ్లపాటు థాయ్ లాండ్ జైళ్లలో మగ్గిపోయే పరిస్థితి వచ్చేదా? తన కమీషన్ల కోసం చికోటి ప్రవీణ్ లాంటి గ్యాంబ్లర్లను ముఖ్యమంత్రి పో షించబట్టే, తెలుగువారి పరువు ప్రతిష్టలు, రాష్ట్ర గౌరవమర్యాదలు థాయ్ లాండ్ లో మంట గలిసిపోయాయి. రూ.100కోట్లకు సంబంధించిన లావాదేవీలు థాయ్ లాండ్ లోని పటాయా నగరసమీపంలో జరిగిన కేసినోలో బట్టబయలైన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ఆయనప్రభు త్వం ఏంసమాధానం చెబుతుంది? ముఖ్యమంత్రి ఆనాడే గుడివాడకేంద్రంగా కేసినో నిర్వహిం చిన చికోటి ప్రవీణ్, కొడాలినాని, వల్లభనేనివంశీలపై చర్యలు తీసుకొని ఉంటే, నేడుఈ పరిస్థితి వచ్చేదికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా తక్షణమే దీనిపై దృష్టిపెట్టాలి. థాయ్ లాండ్ కేంద్రంగా పటాయానగర సమీపంలోని హెటల్లో జరిగిన కేసినోపై దృష్టిపెట్టి, నిర్వాహకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. థాయ్ పోలీసులకు పట్టుబడిన వారిలో ఎవరైనా అమయాకులుంటే వారిని తక్షణమే సురక్షితంగా దేశానికి తిరిగొచ్చేలా చూడాలి." అని పట్టాభిరామ్ భారతప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత జగన్‌దే: మర్రెడ్డి



రాష్ట్రంలో కురుస్తున్న అకాలవర్షాలతో గోదావరి జిల్లాల్లో ధాన్యంరైతులు, ఇతరప్రాంతాల్లోని వాణిజ్యపంటల రైతులు తీవ్రకష్టాల్లో ఉంటే, ముఖ్యమంత్రిగానీ, మంత్రులుగానీ, వారిముఖం చూసిన పాపానపోలేదని, రాష్ట్రంలో అసలే సమస్యలు లేవన్నట్టు సిగ్గులేకుండా రజనీకాంత్ లాంటి అగ్రనటుడిపై విమర్శలుచేస్తూ, ముఖ్యమంత్రి మెప్పుకోసం దద్దమ్మ, మంత్రులు, వైసీ పీనేతలు మాట్లాడుతున్నారని టీడీపీనేత, తెలుగురైతు విభాగం రాష్ట్రఅధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడాతూ "స్వర్గీయ నందమూరి తారకరామారావు ఘనచరిత్రను మసకబార్చేందుకు నానా తిప్పలు పడుతున్న మంత్రులు, వైసీపీ నేతలకు కన్నీళ్లు, కష్టాల్లో ఉన్న రైతులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఒక మంత్రి చొక్కా విప్పితే, మరో ఎంపీ లాగులు విప్పి తిరుగుతాడు. ముఖ్యమంత్రి సొంత బాబాయ్ ని చంపినవారిని కాపాడేందుకు కిందామీదా పడుతున్నాడు. ప్రకృతి వైపరీత్యాలను సవాల్ చేసేలా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు అండగా నిలిచారు. పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇచ్చి ఆదుకున్నారు. పంటనష్టంబీమా సొమ్మును సకాలంలో రైతులకు అందించేలాచేశారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, రైతాంగాన్ని, వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ, సొంత పనులు చక్కబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యాడు. యర్రగొండపాలెంలో మిర్చిరైతులు పం టలు నష్టపోయి, కల్లాల్లోని మిర్చితడిసిపోయి కన్నీళ్లు పెట్టుకుంటుంటే మంత్రి ఆదిమూలపు సురేశ్‌కు కనిపించడంలేదా అని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని, ముఖ్యమంత్రిని నిలదీస్తూ చొక్కావిప్పి తిరిగే ధైర్యం మంత్రికి ఉందా? తన అవినీతిని, వైఫల్యాలను టీడీపీ అధినేత ఎత్తి చూపారన్న అక్కసుతో చొక్కాలు విప్పిన మంత్రి సురేశ్, కల్లాల్లోని మిర్చిని కాపాడుకోవడా నికి, రైతులకు సకాలంలో టార్పాలిన్ పట్టలు ఇవ్వలేని తన అసమర్థ ప్రభుత్వంపై నిరసన వ్యక్తంచేస్తూ చొక్కాలు విప్పగలడా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి, బాబాయ్‌ని చంపిన వారిని కాపాడటమే తన ఉద్యోగం కాదని, కష్టాలపాలైన రైతులగురించి ఆలోచించాల్సిన బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి తెలుసుకోవాలి. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు ఏంచేస్తానని చెప్పాడు, ఇప్పుడేం చేస్తున్నాడని ప్రశ్నించారు. రైతుల్ని ఆదుకోవడానికి రూ.3వేలకోట్లతో పెడతాను అన్న ధరలస్థిరీకరణ నిధి ఏమైందో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి. అలానే రూ.4వేలకోట్ల ప్రకృతివిపత్తుల నివారణ ఫండ్ ఎ క్కడ దాచాడో చెప్పాలి. విత్తనం నుంచి విక్రయం వరకు జగన్మోహన్ రెడ్డిప్రభుత్వం రైతు వ్యతి రేక విధానాలే అవలంభిస్తోంది. గోదావరిజిల్లాల్లో ధాన్యమంతా పొలాలు, కల్లాల్లోనే తడిచిపోతే ఈ ప్రభుత్వం అక్కడి రైతాంగానికి ఏం చేసిందని ప్రశ్నించారు. అక్కడి మంత్రి దాడిశెట్టి రాజాకు రజనీకాంత్ పై ఉన్నశ్రద్ధ, తననియోజకవర్గంలోని రైతులపై లేకపోవడం బాధాకరం. మంత్రి రోజా చంద్రబాబు చేసిన అభివృద్ధిని తప్పుపట్టడం ఆమె అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని ప్రతిధాన్యం గింజను జగన్మోహన్ రెడ్డే కొనాలి. మిరప, అపరాలు, వాణిజ్య పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, రూ20వేల పరిహారమివ్వాలి. పిడుగుపాట్లకు, ఇతర కారణాలతో చనిపోయిన ఒక్కో రైతు కుటుంబానికి రూ.25లక్షలు ఇవ్వాలని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతిధాన్యం గింజను తాను గతంలోచెప్పిన మద్దతుధరకే జగన్ కొనాలి. తడిచిన మిర్చిని కూడా ప్రభుత్వమే గిట్టుబాటుధరకు కొనాలి. 5 నెలలక్రితం రైతులు మిల్లులకు తోలిన 70వేల మెట్రిక్ టన్నులధాన్యం బాధ్యత జగన్మోహన్ రెడ్డే తీసుకోవాలి. అకాలవర్షాలతో నష్టపోయిన మిరపరైతులకు ఎకరాకు రూ.50వేలు, అరటి,పసుపు, బొప్పాయి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50వేలు, జొన్న, మొక్కజొన్న, ఇతర అపరాల పంటలు నష్టపోయిన రైతులకు రూ.20వేల పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదే. పిడుగుపాటుకు గురై మరణించిన ప్రతిరైతు కుటుంబానికి, రూ.25లక్షల నష్టపరిహారం ఇవ్వాలి." అని మర్రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ జన్మదినాన్ని ఆత్మ గౌరవ దినంగా ప్రకటించాలి

- ఫ్లోరిడాలో ఘనంగా మహానాడు -









ఎన్టీఆర్ జన్మదినాన్ని ఆత్మగౌరవ దినంగా ప్రకటించాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్ విల్లే నగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 12వ మహానాడు జరిగింది. జాక్సన్ విల్లే ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షులు ఆనంద్ తోటకూర ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ చేశారు. శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకుని మహాప్రస్థానంలో గేయాలను గుర్తుచేసుకుంటూ ఆయనకు నివాళులు అర్పించారు. మహానాడును పురస్కరించుకుని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆన్ లైన్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తెలుగువారికి గుర్తింపు, గౌరవం తీసుకువచ్చిన ఎన్టీఆర్ జయంతి మే 28న ప్రభుత్వపరంగా నిర్వహించాలి. సినీ, రాజకీయ రంగంలో ఆయన ధృవతారగా వెలుగొందారన్నారు. రాజమహేంద్రవరంలో మే 27, 28,29 తేదీల్లో మహానాడు జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. 9 నెలల్లోనే పార్టీని స్థాపించి అధికారం చేపట్టడం ద్వారా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పేద ప్రజల కోసం సంక్షేమానికి రూపకల్పన చేశారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలన్నింటికి ఎన్టీఆరే ఆద్యుడన్నారు. ఈ సందర్భంగా మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కీర్తి అజరామరం అన్నారు. అమరుడైన అన్న ఎన్టీఆర్ కు శతవసంత నీరాజనాలు అర్పిద్దాం. ఈ ఏడాది మే నెలలో వంద నగరాల్లో ఎన్టీఆర్ శతవసంతాల వేడుకలు ఘనంగా జరపాలని ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ అధ్యక్షులు జయరాం కోమటి పిలుపునిచ్చారు. వాటిని అందరూ చిత్తశుద్ధితో విజయవంతం చేయాలని కోరారు. ఏడాది పాటు జరిగిన కార్యక్రమాలను సమాహారం చేస్తూ సావనీర్ ను రూపొందిస్తున్నామన్నారు.

ఆనంద్ తోటకూర మాట్లాడుతూ.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర చూసి ప్రభుత్వం భయపడుతోంది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో పాదయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు.

జాక్సన్ విల్లే ఎన్ఆర్ఐ టీడీపీ సౌత్ ఫ్లోరిడా ప్రాంత ప్రతినిధి అనిల్ యార్లగడ్డ మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన కాన్వాయ్ పై రాళ్ల దాడి పిరికిపంద చర్య. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదన్నారు. జాక్సన్ విల్లే ఎన్ఆర్ఐ టీడీపీ ఎగ్జిక్యూటివ్ కమిటీ కోశాధికారి సుమంత్ ఈదర మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఉంది. ఇందుకు ప్రవాసాంధ్రులు తమవంతు పాత్ర పోషించాలన్నారు.

సాయి బొల్లినేని మాట్లాడుతూ... ఎన్టీఆర్ అంటే వ్యక్తి కాదు..ఒక శక్తి. ఆయన క్రమశిక్షణ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలన్నారు. సినీ, రాజకీయ రంగంలో ఎన్టీఆర్ సాధించిన విజయాలు మరెవరికీ సాధ్యం కావన్నారు. ఈ కార్యక్రమంలో కొలికపూడి శ్రీనివాసరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, సుచిత్ర యార్లగడ్డ, శ్రీలక్ష్మి మన్నె, బాబు కొర్రపాటి, ఆనంద్ వక్కలగడ్డ తదితరులు ప్రసంగించారు. జాక్సన్ విల్లే ఎన్ఆర్ఐ టీడీపీ సిటీ కౌన్సిల్ సభ్యులు గోపీకృష్ణ కుంట్ల, రాజేష్ మాదినేని, హరీష్ కుమార్ వీరవల్లి, అజయ్ చెరుకూరి, నాగేశ్వరరావు సూరే, గోపీ కడియాల, సుమన్ కాట్రగడ్డ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులతో మన్నవ సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఓర్లాండో నుంచి రవికుమార్ రావి, ఈశ్వర్ కానుమూరి, మురళీ కృష్ణ రావి పాటు పెద్దఎత్తున ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాల్లో చిన్నారి అదితి తోటకూర పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

# వివేక అరెస్టుకు ఎందుకు తాత్సారం

- టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



వైస్ వివేకాను నరికి చంపిన హత్య కేసులో దగ్గరుండి రక్తం తుడిచి శవానికి కుట్లు కుట్టి హత్యను గుండెపోటు అని ప్రచారం చేసిన ఎంపీ అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా ఎందుకు తాత్సర్యం చేస్తున్నారని ఇప్పటికే రెండుసార్లు తెలంగాణ హైకోర్టు కు అరెస్టు చేస్తామని తెలిపిన సిబిఐ ఎందుకు వెనకాడుతుంది. అటు సుప్రీమ్ కోర్టు ఇటు తెలంగాణ హైకోర్టులు అవినాష్ రెడ్డికి ముందస్తు బేయిల్ ఇవ్వటానికి నిరాకరించి సిబిఐ తన పని తాను చేసుకోవటానికి ఎటువంటి అడ్డంకులు లేవని స్వేచ్ఛగా తమ పని చేసుకోమని ఆర్డరు ఇచ్చినా? సిబిఐ ఎందుకు అరెస్టు చేయటం లేదని టిడిపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ప్రశ్నించారు. సిబిఐ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయకుండా ఏదయినా అదృశ్య శక్తి అడ్డుకుంటుందా? ఆ అదృశ్యశక్తి కి సిబిఐ తల వంచిందా? చట్టం తన పని తాను చేసుకోకుండా ఉండటం పట్ల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డబ్బు అధికారం ఉన్నవాడి చేతికి చట్టం చుట్టంగా మారిందా? ఈ దేశంలో.సామాన్యడి కి ఒక న్యాయం ఎంపీ కి ఒక న్యాయమా? తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానులే అనే నమ్మకాన్ని రుజువు చేయవలసిన బాధ్యత సిబిఐ మీద ఉంది. వైస్ వివేకా కేసులో సీఎం జగన్ రెడ్డి తొలి నుండి అబద్దాలు చెపుతూ కేసును తప్పు దోవ పెట్టిస్తున్నాడు. దస్తగిరి అప్రూవర్ గా మారి వాస్తవాలు బయట ప్రపంచానికి బట్ట బయలు చేసిన తర్వాత ఎంపీ అవినాష్ రెడ్డిని భాస్కర్ రెడ్డిని కాపాడటానికి ముఖ్యమంత్రి గా తనకు ఉన్న అధికారాన్ని, వెసులు బాటుని ఉపయోగించుకుని కేసును నీరుగార్చటానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. 40 కోట్ల రూపాయల సుపారి సమకూర్చిన వారెవరో అలాగె అసలు కుట్ర దారులు ఎవరో నిగ్గు తేల్చమని సుప్రీమ్ కోర్టు సిబిఐ ని ఆదేశించింది. కానీ పరిస్థితి చూస్తుంటే సిబిఐ ఇంత లోతైన విచారణ చేయగలుతుందా అనే అనుమానం కలుగుతుంది. సిబిఐ చేస్తున్న ఈ జాప్యం వల్ల ఎంపీ అవినాష్ రెడ్డి గడప గడప కు కార్యక్రమం చేస్తూ అరెస్టు కాకుండా ఉండేందుకు ప్రజల్లో తిరుగుతున్నాడు. సిబిఐ పనితీరు మీద దాని సామర్థ్యం మీద ఎవరికీ అనుమానం లేదు. కాకపోతే సిబిఐ ని స్వేచ్ఛ గా పని చేయకుండా అడ్డుకుంటున్నారనే వాస్తవం కనిపిస్తుంది. వైస్ వివేకా కేసు విషయం లో తెలుగు రాష్ట్రలలోనే కాకుండా యావత్ దేశం ఆసక్తి గా ఎదురుచూస్తుంది. ఇది సిబిఐకి ఒక ఛాలెంజ్ లాంటిది. ప్రపంచంలో న్యాయ వ్యవస్థ లోనే ఒక కేస్ స్టడీ గా వైస్ వివేకా హత్య కేసు మారింది. ఏది ఏమైనా సిబిఐ ఎంపీ అవినాష్ రెడ్డి ని అరెస్టు చేసి ఆ తర్వాత అసలు సూత్రదారులను గుర్తించి వారి పైన ఛార్జిషీట్ దాఖలు చేయాలి అప్పుడే ఈ కేసుకు తుదికి చేరుతుందన్నారు.

చైతన్యరథం

## జగన్నాసురున్నీ ప్రజలు ఎలా నమ్ముతారు

**- తెనాలి శ్రావణ్ కుమార్**



జగనాసురుని పాలనలో సొంత వైసిపి పార్టీ కార్యకర్తలే నమ్మడం లేదని ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. తాడికొండ నియోజకవర్గంలో జగనాసురుడు అవినీతి నేరాల రాక్షసుడు అనే కార్యక్రమంలో తాడికొండ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ గారు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, ఇలా ఎన్నో అరాచకాలతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. ఈ జగనాసుర రాక్షసపాలనకు అడ్డుకట్ట వేయడానికి సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారు. ఏ1 వన్ ముద్దాయిగా జగన్ రెడ్డి చరిత్రకు ఎక్కిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో జగన్ రెడ్డి పాలనపై ఎండగట్టేందుకు టిడిపి అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ముందుకు వచ్చామన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని ఒక్క ఛాన్స్ తో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ రెడ్డిని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలశిల ప్రసన్న, గుంటుపల్లి మధుసూదనరావు, ధనేకుల మల్లి, షేక్ రిజ్వనా, నెల్లూరి రాజా, తాడికొండ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## బీసీలపై కక్ష కట్టిన జగన్ రెడ్డి

**- లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్**



అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలపై కక్ష కట్టిన జగన్ ఉద్దేశపూర్వకంగానే ఆదిరెడ్డి భవాని కుటుంబాన్ని టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్ మండిపడ్డారు. టీడీపీలో బీసీ అగ్రనేతగా ఎదిగిన ఎర్రంనాయుడి వారసురాలైన ఆదిరెడ్డి భవాని ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఓటు వేయాలని ఒత్తిడి చేసిన వైసీపీ నేతలు ఆ ప్రయత్నం ఫలించకపోవడంతో ఆమె కుటుంబాన్ని అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీసీల ఎదుగుదలను చూసి ఓర్వలేని జగన్ టీడీపీలోని బీసీ ముఖ్య నేతలైన అచ్చెంన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు లాంటి నేతలపై కేసులు పెట్టించి వేధించారని అన్నారు. జగజ్జనని చిట్‌ఫండ్ కంపెనీలో అక్రమాలు జరిగాయనే నేపంతో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తెల్లవారుజామున సీఐడీ అధికారులు అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ గౌడ సాధికారిగా కార్యదర్శి బొల్లా వెంకటేశ్వరరావుగౌడ్, కృష్ణాజిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నూతన ఖాకి వస్త్రాలు

**మన్నవ మోహనకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో టీ.ఎన్.టీ.యూ.సీ పార్లమెంట్ అధ్యక్షులు దొంత నాగగౌడ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మే డే వేడుకలలో స్థానిక ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికులు పాల్గొని ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు, రిక్షా డ్రైవర్లకు, కార్మికులకు నూతన ఖాకి వస్త్రాలను అందించారు. రాష్ట్ర టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గాజువాక లంకా గ్రౌండ్‌లో మేడే సందర్భంగా నిర్వహిస్తున్న ఛలో విశాఖపట్నం సభకు బయలుదేరిన వాహనానికి దొంత నాగగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు.

## జగనాసురుడు అవినీతి చరిత్రపై నిరసన



పది తలల రావణాసురుడి తరహాలో రూపొందించిన జగన్ దిష్టిబొమ్మ ఫ్లకార్డుల ప్రదర్శన అవినీతి, నేర చరిత్ర కలిగిన పది తలల రావణాసురుడు జగన్ అని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య ఆరోపించారు. సోమవారం మంగళగిరి పట్టణం లోని ఎమ్మెస్సెస్ భవన్‌లో జగనాసుర అవినీతి నేర చరిత్రపైన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పది తలల రావణాసురుడి తరహాలో రూపొందించిన జగన్ అబద్ధాల కోరు, లిక్కర్ మాఫియా డాన్, భస్మాసురుడు, కీచకుడు, బాబాయ్ హంతకుడు, రాబందు, రైతు వ్యతిరేకి, మైనింగ్ మాఫియా అంటూ ఒక్కో తలకు ఒక్కో పేరు పెట్టిన దిష్టిబొమ్మ ఫ్లకార్డులను ప్రదర్శించి చింపేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ సీబీఐ 11 కేసుల్లో జగన్ రెడ్డిపై ఛార్జిషీట్లు దాఖలు చేసిందని, ఆయన చేసిన అవినీతి అక్రమాలకు 12 మంది అధికారులు బలైయ్యారని అన్నారు. ఫ్యాక్షన్ ఫ్యామిలీ నుంచి వచ్చిన జగన్ ప్రజలను అన్ని విధాలా పీడించుకుని తింటున్నారని చెప్పుకొచ్చారు. ఆదాయ వనరులు సృష్టించలేక, నిధులు తెప్పించలేక ప్రజలపై భారాలు వేసి పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు.

## చంద్రబాబు పర్యటన వాయిదా



తిరుపతి జిల్లాలో 2,3,4 తేదీల్లో జరగాల్సిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన రెండు రోజులు వాయిదా. వర్షాల కారణంగా రేపటి నుంచి 3 రోజుల పాటు జరగాల్సిన పర్యటన 4,5,6 తేదీలకు వాయిదా 4 తేదీ సూళ్లూరుపేట, 5వ తేదీ గూడూరు, 6 తేదీ వెంకటగిరి నియోజకవర్గాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొననున్న టీడీపీ అధినేత చంద్రబాబు



## రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న జగనాసురుడు

**- గుంటూరులో ఆందోళన చేపట్టిన టీడీపీ నేతలు -**

పది తలల రావణాసురుడి కంటే ఘోరంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నాడని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్నాడని గుంటూరు జిల్లా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) ఆధ్వర్యంలో టీడీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచక పాలన అద్దం పట్టేలా పదితలలతో కూడిన "జగనాసుర అవినీతి నేర రాక్షసుడు" భారీ దిష్టిబొమ్మతో నగరంలో శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని దిష్టిబొమ్మను లాక్కునే ప్రయత్నం చేశారు. అనంతరం పది తలల రావణాసురుడి తరహాలో రూపొందించిన జగన్ అబద్ధాల కోరు, లిక్కర్ మాఫియా డాన్, భస్మాసురుడు, కీచకుడు, బాబాయ్ హంతకుడు, రాబందు, రైతు వ్యతిరేకి, మైనింగ్ మాఫియా అంటూ ఒక్కో తలకు ఒక్కో పేరు పెట్టిన దిష్టిబొమ్మ ఫ్లకార్డులను ప్రదర్శించి చింపేశారు. పోలీసుల తీరుకు నిరసనగా "జగనాసుర అవినీతి నేర రాక్షసుడు " పోస్టర్ల చించివేస్తూ బృందావన్ గార్డెన్స్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. అనంతరం లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్‌కి మట్టి, ఇసుకపై ఉన్న ప్రేమ రైతుల మీద లేదు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి. రైతుల తరపున పెద్ద ఎత్తున పోరాటానికి శ్రీకారం చేపడతాం.
– కోండ్రు మురళీమోహన్,మాజీ మంత్రి

## ఫోర్త్‌టౌన్ సీఐను సస్పెండ్ చేయాలి



బాధితుడ్ని ఓదార్చ లేకపోయి, నిందితులకు మద్దతు పలికిన ఫోర్త్‌టౌన్ సీఐ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలంటూ టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఏడుస్తూ కూర్చున్న మైనర్‌ను దుస్తులు విప్పించి, నాలుగ్గంటల పాటు నిర్బంధించి, దూషించిన వైసీపీ మద్దతుదారులకు సీఐ వత్తాసు పలకడాన్ని ఖండించారు. పాడుబడిన కారులో చోరీ అంటూ వైసీపీ నేతల ఒత్తిళ్లతో, నిందితుల మద్దతుతో ఇంటర్ విద్యార్థిపై ఎదురు కేసు (చోరీ) నమోదు చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో కోరారు. లలితానగర్ ప్రాంతానికి చెందిన ఎన్.రవి అనే విద్యార్థికి జరిగిన అన్యాయంపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ ప్రణవ్ గోపాల్, పార్టీ విశాఖ పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మి, తదితరులు సోమవారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నగరంలో అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని కొద్దిసేపు నినాదాలు చేశారు. అనంతరం బాధిత విద్యార్థితో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. పోలీసుల చర్యలతో బాలుడి మానసికస్థితి కూడా పాడైందని ఆరోపించారు. నిందితులపై కిడ్నాప్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం క్రైం డీసీపీ నాగన్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కోనేటి సురేష్, వసంత్‌తో పాటు బాధితుడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాసుర పాలనకు అంతం - టిడిపికే సాధ్యం
## భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు



దుర్గామాత చేతిలో నరకాసురుడు అంతం అయినట్లు.. నేడు ఆంధ్ర ప్రజలను పట్టి పీడిస్తున్న జగన్నాసురిని చిత్తు చిత్తుగా ఓడించుటకు ఆంధ్ర ప్రజలు ఏకమై కావాలని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జగన్నాసుర కార్యక్రమంలో భాగంగా కోరాడ రాజబాబు మాట్లాడారు. వైకాపాకు చెందిన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డిని నమ్మడం లేదని అన్నారు. ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతా రని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవడానికి ప్రజల సానుభూతిని పొందుటకు సొంత చిన్నాన్ననే హతం చేసిన వ్యక్తి రాష్ట్రానికి ఏమి న్యాయం చేస్తారని నిలదీశారు. ప్రజలకు ముఖ్యమంత్రి మీద నమ్మకం లేదని తెలిసే.. నా నమ్మకం నీవే జగన్ అనే కొత్త నాటకానికి తెరతీశారని అన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా లాంటి ఎన్నో అరాచకాలతో రాష్ట్రం ఎ 1గా ఉందని దుయ్యబట్టారు. జగన్నాసుర రాష్ట్ర పాలనకు నూకలు చల్లే రోజులు దగ్గర పడ్డాయని, దీనికి నిదర్శనం మంత్రులు, ఎమ్మెల్యేలు గడప గడపకు కార్యక్రమానికి వెళితే అక్కడ ప్రజల తిరుగుబాటే ఒక ఉదాహరణ అని అన్నారు.

## జగనాసురుడు అవినీతి నేరాల రాక్షసుడు : మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం కొత్తవలస మండల కేంద్రములో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు రావణుడికి 10 తలలను సూచించే విధంగా 10 ప్రతికూల ట్యాగ్ లతో కూడిన జగనాసురుడు మోడరన్ డే రావణుడు అనే జగన్ మోహన్ రెడ్డి యొక్క దిష్టి బొమ్మ బ్యానర్ ను టిడిపి నాయకుల సమక్షంలో నిలువునా చింపివేయడం జరిగింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రములో జగన్ ముఖ్య మంత్రి అయిన ఈ నాలుగేళ్ల పాలనలో ఎక్కడ చూసినా విపరీతంగా నేరాలు, అవినీతి, దాడులు, అక్రమాలు, అల్లర్లు, గొడవలు, మతాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు, బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ బడుగు బలహీనవర్గాలపై నియంత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. వీటిని అన్నింటిని కలుపుకొని చూస్తే జగన్‌ని జగనాసురుడు మోడరన్ డే రావణుడు అన్న



పేరుతో ప్రస్తావించవచ్చునని ఆమె అన్నారు.

**శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయమును ప్రారంబోత్సవం**

కొత్తవలస మండలం, చీపురువలస గ్రామంలోని గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రారంబోత్సవం సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆహ్వానం మేరకు లిశృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్



శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీఅప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చీపురువలస గ్రామ పెద్దలు కోళ్ల దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి : వర్ల కుమార్ రాజా



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తోట్లవల్లూరు మండలంలో అరటి పసుపు మిర్చి మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయిన సందర్భంలో పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా తోట్లవల్లూరు మండలం బద్రిరాజుపాలెం గ్రామంలో నీట మునిగిన తడిసిపోయిన పసుపు మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ తోట్లవల్లూరు మండలంలో రెండు దఫాలుగా కురిసిన అకాల వర్షాల కారణంగా పసుపు మొక్కజొన్న అరటి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ సమయంలో రైతుల పంటలు కల్లాల్లో ఉంటాయని, వాతావరణ శాఖ ద్వారా వర్ష సూచన ఉందని తెలిసి కూడా కనీసం రైతులకు పట్టాలు కూడా సప్లై చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వ అసమర్థత వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈరోజు రైతు పసుపు మిర్చికి ఎకరాకు లక్ష యాభై వేలు అరటికి ఎకరాకు 70 వేలు మొక్కజొన్నకు ఎకరాకు నలభై వేలు రైతులు పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తుంటే, రైతుకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతా ఉంటే, అకాల వర్షాలతో నష్టపోయిన రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని ఆవేదన చెందారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వైసిపి ప్రభుత్వం ఇంత జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తనట్లు కూర్చుని ఉన్నారని అన్నారు. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతుల ఆదుకుంటానన్నా జగన్ మోహన్ రెడ్డి, చేసిన వాగ్దానాన్ని గాలికి వదిలేసి వాళ్ల నాయకులను ఇంటింటికి పంపించి స్టిక్కర్లు అంటించే పనిలో పడ్డారని అన్నారు. రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యిలా తయారైందని అన్నారు.

## వైసిపికి దారపనేని నరేంద్ర సెల్ఫీ చాలెంజ్



వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ నేత, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. గుంటూరు లక్ష్మీపురం లో ప్రజలు సేద తిరడం కోసం టీడీపీ హయాంలో నిర్మించిన ఈ – బస్ బే ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ, చల్లని త్రాగునీరు, టీవీ, ఉచిత ఇంటర్ నెట్ వంటి అధునాతన సదుపాయాల్ని కల్పించడం జరిగిందన్నారు. వైసీపీ నాలుగేళ్ల పరిపాలనలో ఇటువంటివి ఒక్కటైనా ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. వీధి దీపాలు లేక, ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయక అనేక అవస్థలు పడుతున్నారని దారపనినేని నరేంద్ర

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఒక పక్క అకాల వర్షాలు, మరోపక్క ప్రభుత్వం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు రైతన్న ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి సైతం అష్ట కష్టాలు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది.

– బండారు సత్యానందరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

# అన్నదాతకు దిక్కేది- విపత్తులతో భారీ నష్టం

**ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం డిమాండ్**

రామచంద్రపురం నియోజకవర్గంలో అకాల వర్షాల వలన పాడైపోయిన పంటను పరిశీలించి నష్టోయిన రైతులను ప్రభుత్వం వెంటనే కోవాలని రైతాంగం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేసారు. ఇందులో భాగంగా కె.గంగవరం మండలం పాణింగపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో రామచంద్రపురం నియోజకవర్గంలో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. తడిచిన , రంగు మారిన , మొలకెత్తిన ధాన్యాన్ని ఏ విధమైన షరతులు లేకుండా మద్దతు ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన



రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలన్నారు. కౌలు రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి నిజంగా మీకు ఉన్నట్లయితే మద్దతు ధరతో పాటు ఒబోనస్ కలిపి కొనుగోలు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## తడిసిన ధాన్యం రాసుల వద్ద నిరసన
## గన్ని వీరాంజనేయులు



గుండుగొలను గ్రామంలో వర్షాలకు ధాన్యం రాశులు తడిసి అవస్త పడుతున్న రైతుల వద్దకు వెళ్ళి వాళ్ళ సమస్యలు విని, ధాన్యం రాశులవద్ద ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నిరశన తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ ధాన్యం రాశి చేసి 10 రోజులు అవుతుంది ఇప్పటివరకు మాకు సంచులు ఇవ్వలేదు ప్రభుత్వం ధాన్యం కొనలేదు అంటూ గన్ని వద్ద వాపోయారు.. గన్ని మాట్లాడుతూ చూస్తున్నవా జగన్ రైతుల పరిస్థితి. రైతుల కష్టం వరుణుడిపాలవుతుందని ఆయన అన్నారు. ఇంటింటికి జగనే వైసిపి భరోసా స్టిక్కర్లు అంటించుకోవడంలో బిజీ గా ఉన్నారని, సిగ్గని పించడం లేదా మీకు అని దుయ్యబట్టారు. కనీసం రైతుల్ని పరామర్శించే తీరిక లేదా మీకు, మీనాయకులకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికి స్టికర్ అంటిస్తే భరోసా వచ్చినట్లేనా అని అన్నారు. మీరు రైతు బిడ్డలేగా..మానవత్వం లేదా అంటూ గన్ని ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు.

# అస్తవ్యస్త ప్రభుత్వ విధానంతో రైతులకు నష్టం : బండారు



అస్తవ్యస్త ప్రభుత్వ విధానంతో రైతులు నష్టపోతున్నారని, రబీ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం అనుసరిస్తున్న పనికి మాలిన విధానాలతో రైతన్నలు నానా అగచాట్లు పడుతు న్నారని, రైతులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో రైతు భరోసా అధికారికి కొత్తపేట టిడిపి నాయకులు వినతిపత్రంసమర్పించారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తుందన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణ విధానంలో 25 శాతం వరకు విరిగిన ధాన్యాన్ని, నూక శాతాన్ని ప్రభుత్వం భరించేదని ఇప్పుడు వైకాపా ప్రభుత్వ హయాంలో అది కేవలం 15 శాతానికి పరిమితమైంది. రబీ ధాన్యం సేకరణలో ఐదు శాతం కటింగ్ మిల్లర్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా అన్నదాతలను నిండా ముంచేస్తుందన్నారు.

## టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో వాడపాలెంలో ఘనంగా మేడే వేడుకలు



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురష్కారించుకుని నియోజకవర్గ టీఎన్టీయూసీ అధ్యక్షులు తాడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. నియోజకవర్గ టీఎన్టియూసీ ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లడుతూ ఎందరో కార్మికుల రక్తం చిందించి కార్మిక హక్కు లను సాధించుకున్నారని వారి కృషి నేడు నేడు మేడే గా జరుపుకుంటున్నామని అన్నారు. దేశం,రాష్ట్రం,గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా కార్మిక శక్తితోనే సాధ్యమని అన్నారు.కాని రాష్ట్రంలో ప్రస్తుతం కార్మికులకు గడ్డుకాలం నడుస్తుందని అన్నారు.జగన్ ప్రభుత్వం అసమర్థత వల్ల అభివృద్ధి కుంటుపడటంతో పనులు లేక కార్మికులు వలసలు పోతున్నారని అన్నారు. ఇసుక లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చంద్ర బాబు నాయుడు అభివృద్ధి కార్మికుడని,ఆయన హయాంలో కార్మికు లకు చేతినిండా పని వుండేదని అన్నారు. కార్మికులంతా మరలా పూర్తిస్థాయిలో పనులు చేసుకుని ఆనందం గా గడపాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం వుందని అన్నారు.

## జగన్ పాలనలో కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయి

**రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**



జగనాసుర అవినీతి నేర రాక్షస పరిపాలనలో కార్మిక కర్షక అనకారివ వర్గాలు జీవితాలు అస్తవ్యస్తం అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్టజీవుల దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ జగన్ అవినీతి నేర రాక్షస పరిపాలనలో కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా మారని ఈ నాలుగు సంవత్సరాల కాలంలో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కార్మికులు వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు చాలా కష్టాలు అనుభవించారని ముఖ్యంగా ఇసుక కొరత వలన భవన నిర్మాణ పనిముట్లు రేట్లు విపరీతంగా పెరగడంతో భవన నిర్మాణరంగం కుదేలు అయిందని అన్నారు. ఏవన్ ముద్దాయిగా ఉన్న ఈ జగన్ రెడ్డి పరిపాలనలో భూమాఫియా వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమ య్యాయని మైనింగ్ మాఫియా వల్ల కొండలు గుట్టలు మాయం అయ్యాయని ఆఖరికి పోలవరం పుష్కర కాలువలను కూడా వదల కుండా దోచుకున్నారని అలా చేయడం దుర్మార్గమని అన్నారు.

## పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి : కె ఎస్ జవహర్



ఈ నెల 27, 28న జరగబోయే తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని అలాగే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని వాడపల్లి గ్రామం లోని మహర్షి వేద పాఠశాలలో నిర్వహించిన ఆ శ్యామల యాగంలో రాజమహేం ద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెలలో జరిగే మహానాడు పండుగ దిగ్విజయంగా జరగాలని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన అంతమై ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషా లతో ఉండాలని ఈ రోజు ఈ యాగం నిర్వహించటం జరిగిందని ఆయన అన్నారు. ప్రత్యేకంగా జగన్మోహన్ రెడ్డి వేధింపుల నుంచి జగన్మోహన్ రెడ్డి దాష్టీకాల నుంచి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాల నుంచి ఈ రాష్ట్ర ప్రజలను కాపాడమని ఎందుకంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఒక పక్క న్యాయస్థానాలు అదేవిధంగా వ్యవస్థలన్నీ కూడా ఈ రోజు ఈ విధంగా ఉన్నటువంటి పరిస్థితి మనం చూస్తున్నాం. న్యాయ వ్యవస్థ కూడా కొన్ని సందర్భాల్లో ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి. ఏదైతే అమరావతి రాజధాని కానీ అమరావతి రైతుల కష్టార్జితం కానీ ఈ విధంగా నేలపాలు అవ్వటానికి నేలపాలు చేయటానికి చేస్తున్నటువంటి ప్రయత్నాలు అన్నిటికి కూడా అడ్డంకి రావాలని ప్రత్యేకంగా తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమని అదేవిధంగా యువనేత లోకేష్ బాబు తలపెట్టిన పాదయాత్ర కూడా దిగ్విజయంగా జరగాలని కోరుకుంటూ యాగం చేస్తూ ఉండటం జరిగిందని జవహర్ తెలిపారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో జగనాసురుడి పాలన సాగుతోంది. భూ మాఫియా, ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నాయి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పది తలల జగన్ పాలన అంతం వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చి వేస్తారు.

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# జగనాసురుడికి పరాభవం తప్పదు

ధర్మానికి వ్యతిరేకంగా సొంత బాబాయిని గొడ్డలిపోటుకి గురిచేసి ఆ నిందను చంద్రబాబు మీద తోసి, అక్రమంగా అధికారంలోకి వచ్చిన జగనాసురకు ప్రజాక్షేత్రంలో ఘోర పరాభవం తప్పదనీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సోమవారం జగనాసురా ఫొటోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అక్రమ మార్గాల్లో అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా ఒక రాక్షస పాలన సాగిస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై పక్ష సాధిస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ మాట వినకపోతే వారిని అంతమొందిస్తూ దుర్మార్గపు పాలన సాగిస్తున్నాడు. నిన్ననే రాజమండ్రిలో ఆదిరెడ్డి అప్పారావు గారు ఆదిరెడ్డి వాసు గారిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారు ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అభ్యర్థికి ఆదిరెడ్డి భవాని గారు ఓటు వేయలేదని కక్ష కట్టి వారి మామగారు ఆదిరెడ్డి అప్పారావు గారు బీసీ నాయకుడు బీసీల అభ్యున్నతి కోసం పాటుపడిన చివరికి జగన్‌మోహన్‌రెడ్డి కుట్రకు ఈరోజు జైల్లో ఉన్నారు. ఒక అప్పారావు మాత్రమే కాదు గతంలో అచ్చంనాయుడు, యనమల రామకృష్ణుడు, నన్ను ఇలా అనేకమంది బీసీ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశాడు అయినా అతని కక్ష చల్లారలేదు. యుగానికి ఒక రాక్షసుడు ఉద్భవిస్తూ ఉంటాడు ఈ యుగానికి జగనాసురుడే రాక్షసుడు. అక్రమ మార్గాలలో దోపిడీనే ధ్యేయంగా సకల శాఖల్లోనూ దోపిడీ చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సర్వ నాశనం చేశాడు. జగన్ రాష్ట్రాన్ని దోస్తుంటే ఈ పేటీఎం నాయకులు కిందిస్థాయిలో మట్టి, ఋసక, ఇసక, బూదోపిడి, ప్రజాధనం లూటి చేస్తూ ఆ రాక్షసునికి ఏ మాత్రం తీసుకొని పిల్ల రాక్షసుల్లా తయారయ్యారు ప్రజల ధనమాన ప్రాణాలను దోచుకుంటూ రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తూ ఉన్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో రజనీకాంత్ తారకరామారావు, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటే ఈ పేటీఎం కుక్కలు ఆయన మీద మొరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సాధికార కన్వీనర్లు అశోక్ కుమార్ గౌడ్, అక్కుమహాంతి రాజా, గొర్రెపాటి గోపి చంద్, మోటమర్రీ బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, వెంకన్న, తిరుమల రావు.



తాడికొండలోని టిడిపి కార్యాలయం వద్ద సోమవారం "జగనాసురుడు – అవినీతి, నేరాల రాక్షసుడు" జగన్‌రెడ్డి చేస్తున్న అవినీతి, నేరాలు, అత్యాచారాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తాడికొండ నియోజకవర్గ ఇంచార్జి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు



కోస్తా మురళి, చింతకుర్తి సుధాకర్, కట్టా అంజిబాబు, శివ కోటి రాజేంద్ర ప్రసాద్, రత్నాకర్, గుమ్మడి విద్యాసాగర్, కాలేశా, తిరుమాని నారాయణ, చిన్నం శివ, సలీం, అమీర్, రాగి చంద్రశేఖర్, పి.అయ్యప్ప, వన రాజు, రాయన శివ, లంకిశెట్టి నీరజ, దేవరపల్లి అనిత, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైకో పోవాలి.. సైకిల్ రావాలి...

బంటుమిల్లి మండలంలోని టీడీపీ ఆఫీసులో సోమవారం 'జగనాసుర రక్త చరిత్ర' పోస్టర్‌ను ప్రదర్శించి అనంతరం దహనం చేశారు. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్, టీడీపీ నాయకులు పాల్గొని, సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు. కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, గంజాయి మాఫియా, చేసి అక్రమ ఆర్జనే పరమావధిగా రాజకీయాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ, అంగర రంగనాథ్, బొర్రా కాశీ, ఎండీ నజీర్, రేవు గోపాలకృష్ణ, సింగంసెట్టి శ్రీను, బిసి నాయకులు జొన్నలగడ్డ కొండ, బోల్లా శ్రీను, నాయకులు సుధాకర్, రమేష్, వీణ, నూర్, జంపాని సూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.



## 'జగనాసుర రక్త చరిత్ర' పోస్టర్ ప్రదర్శన

మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ ఆఫీసులో సోమవారం 'జగనాసుర రక్త చరిత్ర' పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, పెడన నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్, అవనిగడ్డ టీడీపీ ఇంఛార్జి మండలి బుద్ధప్రసాద్, పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బోడే ప్రసాద్, పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్‌రాజా, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెనమలూరులో..

పెనమలూరు నియోజకవర్గంలోని తెదేపా కార్యాలయంలో సోమవారం "జగనాసుర అవినీతి నేర రాక్షసుడు" పేరిట రూపొందించిన పోస్టర్‌ను ప్రదర్శించి అనంతరం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడే ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో భూకబ్జాలు, అక్రమ మైనింగ్, మద్యం మాఫియా, డ్రగ్ మాఫియా, దళితులపై దాడులు, మహిళలపై దాడులు అత్యాచారాలు, రైతు వ్యతిరేకి, ఒక్క ఛాన్స్ అంటూ ఆంధ్ర ప్రజలను నట్టేట ముంచాడన్నారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి శంకర బాబు, అనుమోలు ప్రభాకరరావు, దొంతకాని పుల్లేశ్వరరావు, సంగేపు రంగారావు, అంగిరేకుల మురళి, పీత గోపి, కోయ ఆనంద్, సొంటి శివరామ్ ప్రసాద్, తుమ్మల రాంకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'తంగిరాల' సేవలు మరువలేం

స్వర్గీయ తంగిరాల ప్రభాకరరావు సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తంగిరాల ప్రభాకర్‌రావు జయంతి సందర్భంగా సోమవారం నందిగామ పట్టణంలోని తంగిరాల ఘాట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి టిడిపి శ్రేణులు, అభిమానులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ ప్రాంతంలో లాయర్‌గా ఎన్నో సేవలు అందించారని, ఎంతోమందికి సాయం చేశారని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పనిచేసేటప్పుడు ఆయన దగ్గరకు వచ్చిన ప్రతిఒక్కరికి ఉచితంగా న్యాయం చేసేవారన్నారు. నందిగామ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంతం సమస్యలు చట్టసభల్లో వినిపించారన్నారు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలు మర్చిపోలేమన్నారు.





## తిరువూరులో కార్మికుల దినోత్సవం

కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరువూరు పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి వెంకట పుల్లారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. అనంతరం టిఎన్టియుసి జండా దిమ్మెను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శావల దేవదత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లగట్ల స్వామిదాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ షేక్ హుస్సేన్, కామాల రామారావు, పంది శ్రీనివాసరావు, ఉదారపు మార్కండేశ్వరరావు, కొమ్మినేని రాజేష్ ఖన్నా, సోమవరపు శ్రీనివాసరావు, కొమ్మినేని ఆచార్య, మల్లెల వెంకటేశ్వరరావు, కొంగల మురళీకృష్ణ, మల్లెల శ్రీనివాసరావు, దుబ్బాకు సురేంద్ర, షేక్ నాగుల్ మీరా, షేక్ ఈసుబ్, షేక్ మస్తాన్, ఈలప్రోలు తిరుపతిరావు, పావూరాల సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలతో ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



మద్యపాన నిషేధం అని మాటిచ్చిన జగన్, మాటతప్పాడు. రాష్ట్రంలో అడ్డు అదుపులేని అడ్డగోలు ధరలకు మద్యం క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. నేడు రాష్ట్రంలో నేరాలు మరియు మర్డర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.
– పాశం సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే

# హౌప్ మ్యాపింగ్ వీలైనంత త్వరగా పూర్తి చేయాలి : నారాయణరెడ్డి





మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో మార్కాపురం పట్టణ,మార్కాపురం మండల మరియు తర్లుపాడు మండలాల క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇన్చార్జీలు మరియు బూత్ కన్వీనర్ల సమావేశం జరిగింది. పది రోజుల్లో హౌస మ్యాపింగ్ పూర్తి చేయాలి అని మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. ప్రతి బూత్ కన్వీనర్ తమ బూత్ పరిధిలోని ప్రతి ఇంటి వెళ్లి ఓటర్లను పలకరించి హౌస మ్యాపింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలని బూత్ కన్వీనర్లకు పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు తమ పరిధిలోని బూత్ కన్వీనర్లను సమన్వయం చేసుకొని ప్రతిరోజు పని చేయించాలని పిలుపునిచ్చారు. పొదిలి పట్టణంలో జరిగిన క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిల మరియు బూత్ ఇన్చార్జిల సమావేశాన్ని పొదిలి పట్టణంలోనే సాయి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా హౌస మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయడానికి క్లస్టర్ యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ లకు పలు సూచనలు చేశారు . పార్టీ కార్యాలయం నుండి విచ్చేసిన వెంకన్న, బూట్ ఇన్స్టాలేషన్ ఏ విధంగా చేయాలి హౌస మ్యాపింగ్ ఏ రకంగా చేయాలి తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## జగనాసురుడ్నీ ప్రజలు నమ్మడం లేదు : టిడిపి నాయకులు



జగన్నాసురున్నీ ,వైసిపి కార్యకర్తలే నమ్మడం లేదని ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని ఒంగోలు నియోజకవర్గ టిడిపి నాయకుల న్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు జగనాసుర అవినీతి, నేరచరిత్ర పై జగన్ పది తలలు తో ఉన్న బొమ్మను చూపుతూ, జగనా సుర అవినీతి, నేరచరిత్రలోని ఒక్కొక్క అంశా న్ని చదువుతూ, ఒక్కొక్క తల చించుతూ ప్రజల కు టీడీపీ నాయకులు వివరించడం జరిగి నది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ జగన్ రెడ్డి పాలనలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫి యా, ఇలా ఎన్నో అరాచకాలతో రాష్ట్రాన్ని అస్త వ్యస్తం చేశారన్నారు. ఈ జగనాసుర రాక్షస పాలనకు అడ్డుకట్ట వేయడానికి సమయం ఆసన్నమైందన్నారు.

## వైసీపీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన వేగేశన



బాపట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సూర్యలంక రోడ్డులో గల బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అన్ని రంగాలలో అట్టడుగు స్థాయికి దిగజారిపోయిందన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రతి పౌరుడు మీద సగటున 2.5 లక్షల రూపాయల అప్పు భారం పడింది.అటీకాక పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, పెట్రోల్ ధరలు, విద్యుత్ చార్జీల పెంపు, చెత్త పన్ను వంటి వాటితో సామాన్య ప్రజలు బ్రతుకులు దుర్భరం చేశారన్నారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న కురుకొండ్ల



వెంకటగిరి పట్టణము, టిడిపి కార్యాల యం నందు రేపు వెంకటగిరి లో జరిగే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా వాయిదా వేసిన సందర్భంగా విలేకర్ల సమావేశములో జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుటూరు కన్నబాబు, నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు, చంద్రబాబు నాయుడు టూర్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు హనుమంతరావు , నియోజకవర్గ నాయకులు మస్తాన్ యాదవ్‌తో కలిసి మాట్లాతున్న మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ కురుకొండ్ల రామకృష్ణ తదితరులు.

## జగనాసుర అంతం తథ్యం : మాలేపాటి



కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జగనాసుర అవినీతి, నేరచరిత్రపై తెదేపా కార్యాలయంలో, స్థానిక తెదేపా నాయకులతో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జగన్ పది తలలుతో ఉన్న బొమ్మను చూపుతూ, జగనాసుర అవినీతి, నేరచరిత్రలోని ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, ఒక్కొక్క తల చించుతూ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ జగనాసుర చరిత్రలో మొదటిగా సొంత బాబాయిని హత్య చేసిన ఘనత జగనాసురుడిదేనని అభివర్ణించారు. సిగ్గులేకుండా తన తండ్రి మరణాన్ని వాడుకుని ఓదార్పు అన్న పేరుతో 2014 ఎన్నికలకు ముందు రాజకీయంగా ఎదగాలని ప్రయత్నించాడు. ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియ, మైనింగ్ మాఫియా.. లాంటి ఇండియాలో జరిగే అన్ని మాఫియాల్లో తలదూర్చిన జగనాసురుడిని రాష్ట్ర ప్రజలు ఎందుకు క్షమిస్తారు అని ప్రశ్నించారు.

## పీటర్స్ స్కూల్‌ను మూసివేస్తునందుకు కలెక్టర్‌కు వినతిపత్రం



నెల్లూరు సిటీ,51 వ డివిజన్, కాపాడిపాలెం లో 100 సంవత్సరాల చరిత్ర కలిగి ప్రస్తుతం 160 మంది పేద పిల్లలు చదువుకుంటున్న జోసెఫ్ తెలుగు మీడియం ఎలిమెంటరీ స్కూల్ ను మరియు 52 వ డివిజన్ ఇసుకడొంక లో 120 సంవత్సరాల చరిత్ర కలిగి ప్రస్తుతం దాదాపు 200 మంది పేదపిల్లలు చదువుకుంటున్న పీటర్స్ హైస్కూల్ ను, జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ ఎన్ఓ -50, 51 వలన జరుగుతున్న నష్టాలు, ఇబ్బందులు వలన స్కూల్ యాజమాన్యం 2023-24 విద్యాసంవత్సరం నుంచి మూసివేస్తున్నందున నెల్లూరు సిటీ టీడీపీ ఇంచార్జి శ్రీ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సూచన మేరకు మే 1 వ తేదీ నెల్లూరు కలెక్టర్ కార్యాలయం నందు స్కూల్ పిల్లలు-వారి తల్లితండ్రులు,పూర్వ విద్యార్థులతో కలిసి ఈ జీవో లకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేసి, కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



రాష్ట్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు జగనాసుర అవినీతి మరియు నేర చరిత్ర పై నాయకులు మరియు కార్యకర్తలతో కలసి మాజీ శాసన సభ్యులుపాశిం సునీల్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు.



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనపై జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి పాల్గొన్న టీడీపీ నాయకులు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని, ఒక్క ఛాన్స్ తో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్‌ని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించడం ఖాయం. – పల్లె రఘునాథ్‌రెడ్డి, మాజీ మంత్రి

## భస్మాసురుడు జగన్ రెడ్డి : మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్



గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జ్ శ్రీ ఆర్ జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలన భస్మాసురుడు. రావణాసురుని తలపిస్తుందని పది తలల రావణుడు ఎలాగైతే తప్పు మీద తప్పు, తప్పు మీద తప్పు చేస్తూ వెళ్ళాడు అచందంగానే జగన్ రెడ్డి కూడా ఎన్నో తప్పులు చేసుకుంటూ వెళ్తున్నాడని ఆరోపించారు. మొదటగా అక్రమా స్తుల కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భూదందాలు, లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, రైతు వ్యతిరేకి, సొంత బాబాయ్ హత్య కేసు, మహిళలపై అఘాయిత్యాలు, అబద్దాలకోరు ఇలా పలు అంశాలలో జగన్ రెడ్డి రావణా సురుణ్ణి తలపిస్తున్నాడని జితేంద్ర గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికి 2024లో తెలుగుదేశం పార్టీ గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని జగన్ రెడ్డి పాలన అంతం కాక తప్పదని జితేంద్ర గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం



శింగనమల మండల కేంద్రంలో డా.బి. ఆర్. అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పీటీసి రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, అలం వెంకట నరసానాయుడు, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, మారుతి నాయుడు, తెదేపా పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగల క్రిష్ణమూర్తి పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడు తూ జగన్నాసుర నేర రాక్షసుడుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మారిపోయాడాని వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాడులు దౌర్జన్యంకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తే జగన్మోహన్ రెడ్డి గంజాయి ఆంధ్ర ప్రదేశ్ చేస్తున్నాడని వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారిస్తున్న సిబిఐకు రాష్ట్ర ప్రభుత్వం సహ కరించడం లేదు అని రాష్ట్రములో దుర్మార్గమైన ప్రభుత్వం నడుస్తోందని ఆయన పేర్కొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



పుట్టపర్తి నియోజకవర్గం పెద్దలు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మన రాష్ట్రానికి ఇదేం కర్మ ప్రోగ్రాంను కొత్తచెరువు మండలం బీసీ కాలనీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా 122 కుటుంబాలను కలిసి వారి సమస్యలను కనుగొని వాటిని ఫామ్స్ లో రాసి వారి కుటుంబం తరపున 180 మిస్సేడ్ కాల్స్ ఇవ్వడం జరిగినది. విచారణ మేరకు సమస్యలు తెలియ జేయుడమేమనగా నీటి డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, గుంతలతో కూడిన రోడ్లు, నీటి సరఫరా మరియు స్మశానాలకు చోటు లేక వారు ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. కావున ఈ సమస్యలను తక్షణమే అధికా రులు గుర్తించి పరిష్కరించకపోతే టిడిపి తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలియజేస్తున్నామన్నారు.

## పేదవారికి పట్టెడు అన్నం పెట్టడమే మా టిడిపి లక్ష్యం



ఎన్నికల కోసం చికెన్ బిర్యానీ పెట్టి తర్వాత కనపడకుండా పోయే పార్టీ మాది కాదు అని పులివర్తి సుధారెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అన్నా క్యాంటీన్ కోసం పోరాడుతూ అన్నా క్యాంటీన్ లో పెట్టే భోజనమే మేము పేదలకు పెడుతున్నాము. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపాన ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి గారు చేతులమీదుగా పాకాల మండల టిడిపి నాయకులు,మహిళా నాయకురాళ్ళు,కార్యకర్తల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ మేడే ని పురస్కరించుకొని కార్మికులకు,కర్షలకు,కూలీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ప్రతి సోమవారము,శనివారము పాకాల మండలం లోని వారపు సంతలలో అందరికీ ఉచిత భోజనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## జగన్‌ని వైసిపి కార్యకర్తలే నమ్మడం లేదు- రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారు : ఉమామహేశ్వరనాయుడు



జగనాసురుని పాలనలో సొంత వైసిపి పార్టీ కార్యకర్తలే నమ్మడం లేదని ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాది నేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. అనంతపురం జిల్లా, కళ్యాణ దుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అవినీతి అక్రమాలు దౌర్జ న్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, ఇలా ఎన్నో అరాచకాలతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. ఈ జగనాసుర రాక్షసపాలనకు అడ్డుకట్ట వేయు డానికి సమయం ఆసన్నమైందన్నారు. ఏ 1 వన్ ముద్దాయిగా జగన్ చరి త్రకు ఎక్కిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో జగన్ పాలనపై ఎండగట్టేందుకు టిడిపి అధినా యకు డు నారా చంద్రబాబుఆదేశాల మేరకు ముందుకు వచ్చామన్నారు.

## ఆదిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు తగదు : టిడిపి బిసి సెల్



టిడిపి బీసీ సెల్ అధ్వర్యం లో అనంతపురం నగరంలో స్థానిక జిల్లా పార్టీ కార్యా లయం ముందు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాసుల అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, నగర అధ్యక్షులు సిమెంటు పోలన్న, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ టిడిపి లోని బీసీ నాయకులపై కక్ష పూరితంగా అక్రమ కేసులను బనా యించి జైళ్ళకు పంపడం వలన రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు.

## నందికొట్కూరులో నిరసన కార్యక్రమం



నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టి, విలే కరుల సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సంధ్భంగా మాట్లాడు తూ జగన్ మోహన్ రెడ్డిని ఆధునిక రావణాసురుడి తో పోల్చడం జరి గింది. గత ఎలక్షన్ ప్రచార సమయంలో బాదుడే బాదుడు కార్యక్రమా న్ని అందుకొని విద్యుత్ చార్జీలు ఏడుసార్లు పెంచడం జరిగింది. జగన్ ఒక అబద్దాలకోరు అని ప్రజలకు తెలియ జేశారు. పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక జీవనాన్ని చిన్న భిన్నమయ్యేలా చేశాడు. కల్తీ మద్యం ద్వారా ప్రజల ఆరోగ్యంతోనే చెలగాట మాడుతున్న వ్యక్తి ఈ జగన్ అని అన్నారు.



జగనాసుర అవినీతి, నేరచరిత్ర పై ధర్మవరం నియోజకవర్గ కేంద్రం లోని తెదేపా కార్యాల యంలో, స్థానిక తెదేపా నాయ కులతో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జగన్ పది తలలతో ఉన్న బొమ్మను చూపుతూ, జగనా సుర అవినీతి, నేరచరిత్రలోని ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, ఒక్కొక్క తల చించుతూ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజలకు వివరించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రకృతి కన్నెర్ర జేసింది... ప్రభుత్వ పెద్దలు పత్తాలేరు! పాదయాత్ర దారిలో ఏ రైతును కదిలించినా కష్టాలు, కన్నీళ్లే సమాధానంగా వస్తున్నాయి. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు ఘోరంగా దెబ్బతింటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



# టిడిపి నేతల అక్రమ అరెస్టును ఖండించిన చంద్రబాబు



అమరావతి:-రాష్ట్రంలో రోజు రోజుకూ వైసీపీ ప్రభుత్వ రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు పెరుగుతున్నాయే తప్ప...వారిలో మార్పు రావడం లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రత్యర్థులను ఓడించడానికి పాలనను నమ్ముకోవాల్సిన ప్రభుత్వం....అక్రమ కేసులను, అరెస్టులను మాత్రమే నమ్ముకుందని చంద్రబాబు అన్నారు. తాజాగా రాజమండ్రిలో పార్టీ నేతలు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్‌ల అరెస్టులు అందుకు సాక్ష్యం అని చంద్రబాబు మండిపడ్డారు.

గ్రామాల్లో ఉన్న తెలుగు దేశం కార్యకర్తల నుంచి, రాష్ట్ర స్థాయి నేతల వరకు ప్రతి ఒక్కరినీ కేసులతో, దాడులతో భయపెట్టి లొంగదీసుకోవాలనే దుష్ట ఆలోచనలు మానుకోవాలన్నారు. సిఐడి అనేది దర్యాప్తు ఏజెన్సీనా, లేక వైసీపీ వేధింపుల ఏజెన్సీనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిఐడి పెడుతున్న అక్రమ కేసులు, అరెస్టులపై ఇప్పటికే అనేక సార్లు కోర్టులతో చీవాట్లు తిన్నా ప్రభుత్వ బుద్ది మారకపోవడం సీఎం జగన్ విషపు రాజకీయ ఆలోచనలకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఎవరూ ఏ వ్యాపారం చేసుకోకూడదు అన్నట్లు సిఎం జగన్ వ్యవహరిస్తున్నారని, ఈ కక్షసాధింపు పాలనకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర మూల్యం చెల్లిస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీతో ఫోన్‌లో మాట్లాడిన చంద్రబాబు నాయుడు భయపడవద్దని పార్టీ అండగా ఉంటుందని సూచించారు.

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన టీడీపీ అధినేత



ఆదిరెడ్డి భవానీను పరామర్శిస్తున్న ఉమ్మడి గోదావరి జిల్లాల టిడిపి నేతలు

### రాజకీయ విమర్శలు కాదు...ముందు రైతుల కష్టాలు చూడండి: ప్రభుత్వానికి చంద్రబాబు సూచన

ఆంధ్రప్రదేశ్ లో అకాల వర్షాల కారణంగా రైతాంగం నష్టపోతుంటే ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని టిడిపి అధినేత చంద్రబాబు మండిపడ్డారు. మంత్రులు కనీసం ఒక్క చోట కూడా రైతుల దగ్గరకు, పొలాల్లోకి వెళ్లడం లేదు. అన్నదాత కష్టంపై కనీసం ఆరా తీయడం లేదన్నారు. ఇక సీఎం సంగతి సరేసరి. రజనీకాంత్‌ను తిట్టే పని కాదు.. ధాన్యం రైతుల కష్టాలు చూడాలని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌ను ఆడిపోసుకోవడం కాదు, మిర్చి రైతుల బాధలు వినాలని హితవు పలికారు. ప్రతిపక్ష నేతల అరెస్టులు, దాడులు కాదు...పొలంలో అన్నదాతల దుస్థితిపై దృష్టి పెట్టాలన్నారు. కర్షకులకు భరోసా ఇవ్వండి...ప్రభుత్వం నుంచి తగిన సాయం చేయాలని డిమాండ్ చేశారు.

## రావణాసురుడుని మించిపోయేలా ముఖ్యమంత్రి



రాష్ట్రంలో రావణాసురుడుని మించిపోయేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన చేస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. నేడు సోమవారం అభినవ రావణాసురుడు ముఖ్యమంత్రి జగన్ అంటూ కృష్ణాజిల్లా గుడివాడ టిడిపి నేతలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రావణాసురుడు రూపంతో రూపొందించిన ముఖ్యమంత్రి జగన్ ఫోటోలను ముక్కల ముక్కలు చేసిన టిడిపి నేతలు, వాటిని దగ్ధం చేశారు. తల్లిని , చెల్లిని అవసరాలకు వాడుకొని రోడ్డు పాలు చేసిన దుర్మార్గుడు జగన్ అని రావి విమర్శించారు. సొంత బాబాయిని గొడ్డలి వేటుతో కడతేర్చిన జగన్‌కు, ప్రజలను పాలించే అర్హత లేదని, జగన్ పాలనకు చివరి రోజుల దగ్గర పడ్డాయని రావి వెంకటేశ్వరరావు అన్నారు.

## వైసీపీ నాయకుల భూఆక్రమణలపై బీటెక్ రవి ధ్వజం



చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లి టిడిపి నాయకుడు మహేశ్వర్‌రెడ్డికి చెందిన భూముల్లో వైసిపి నాయకులు ప్లాట్లు నిర్మించడం, పట్ల టిడిపి నాయకులతో కలిసి బీటెక్ రవి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించి వైసీపీ నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ నాగులగుట్ట పల్లె టిడిపి మండల నాయకుడు మహేశ్వర్ రెడ్డికి చెందిన భూమిపై ఇప్పటికే లక్కిరెడ్డిపల్లి స్టేషన్ నందు మరియు జిల్లా ఎస్పీ కార్యాలయంలోనూ పలు పంచాయతీల అనంతరం మహేశ్వర్ రెడ్డి రెండు కోట్ల 80 లక్షలకి కొనుగోలు చేసి అగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగిందని కానీ వాటికి విరుద్ధంగా నేడు వైసిపి నాయకులు నేడు భూమిలో ప్లాట్ నిర్మించి విక్రయాలకు పాల్పడం సరికాదని సమస్యలు ఏమైనా ఉంటే పెద్దమనుషుల పంచాయతీ ద్వారా సర్ది చేసుకోవాలి తప్ప శాంతి భద్రత సమస్యలు తలెత్తేలా ఇలా అక్రమాలకు పాల్పడడం సరికాదని ఇలాంటి చర్యలు ఇలాగే కొనసాగితే టిడిపి మద్దతు దారులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

ఈ వివాద స్థలంలో ఎలాంటి క్రయ విక్రయాలకు ప్రజలు పూనుకోకూడదని అలా కాదని ఎవరైనా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం రామయ్యపుట్టుగలో ఇచ్చాపురం ఎమ్మెల్యే అశోక్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన జగనాసుర నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరోవైపు నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో కాస్త గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు దృష్టికి తీసుకెళ్లే ప్రతిపక్షాల నిరసనలు అడ్డుకోవడం సరికాదని ఎమ్మెల్యే అశోక్ బాబు అన్నారు.

## టిడిపి కార్యాలయంలో జగన్ రక్త చరిత్ర కార్యక్రమం



పత్తికొండ నియోజకవర్గం రెవిన్యూ డివిజనల్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మే 1వ తేదీ సోమవారం జగనాసుర రక్త చరిత్ర కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల సాంబశివరెడ్డి రామానాయుడు తిమ్మయ్య చౌదరి లక్ష్మీనారాయణ చౌదరి మనోహర్ చౌదరి శ్రీనివాసులు గౌడ్ హరినాథ్ పాల్గొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో భూ మాఫియా, ఇసుక దందా, మైనింగ్ మాఫియా, భూ కబ్జాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, రైతు వ్యతిరేక పరిపాలన నిర్వహిస్తున్నాడని, రాష్ట్రంలో ఆటవిక రాక్షస పరిపాలన నిర్వహిస్తున్నాడని, టీడీపి నాయకులు పేర్కొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## అధోగతిలో ఆర్థిక వ్యవస్థ

రాష్ట్ర ఆర్థిక స్థితి వైసీపీ పాలలో అధోగతికి దిగజారింది. 2019లో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా ఏడాది ఈ దుస్థితి పతాక స్థాయికి చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందంటే ఒట్టిపోయిన ఖజానా నింపేందుకు శాఖలను అడుక్కునే అంతగా అని చెప్పాలి. శాఖలలోని డబ్బంతా ఖజానాకు మళ్ళించాలని వైసిపి సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అంతే కాదు ఈలోగా పట్టణాల్లో పన్ను బాదుళ్లను సర్కార్ మొదలుపెట్టింది. ఆస్తి పన్ను మరో 15 శాతం అదనంగా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఆస్తి పన్ను భారంతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలు మరొక 15% పెంచడంతో లబోదిబోమంటున్నారు. ఈ పెంపుపై గత ఏడాది నుంచి వివిధ సంఘాలు చేసిన ఆందోళనలు. ఉద్యమాలు జరిగినా వీటిని ప్రభుత్వం ఖతరు చేయకుండా పెంచిన ఆస్తిపన్ను వసూలు చేయడానికి నడుం బిగించింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పన్నులు పెంచి రాష్ట్ర ప్రజలను పీక్కోని తింటున్నారు. మరోవైపు చెత్త చెత్త పన్నును తప్పని సరి చేస్తూ ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేస్తున్నారు. వాస్తవానికి విజయవాడ గుంటూరు నగరాల ప్రజలు హైదరాబాద్ మహానగర వాసుల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రాష్ట్రంలో 2004 నుంచి 2019 వరకు ఆస్తి పన్ను ఒక రూపాయి కూడా పెరగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలతో పాటు విశాఖ మహానగరంలో నివసిస్తున్న ప్రజలపై భారీగా పన్నులు విధించి మోయలేని భారాన్ని ప్రజల నెత్తిన వేశారు. ఎలాగో చెత్త పన్నుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విలువ ఆధారిత పన్నుల విధానం మన ఒక్క రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెప్పు కోసం. జనాన్ని మరింతగా బాది అధిక ఆదాయాన్ని పొందేందుకు జగన్ సర్కార్ కు అవకాశం అంది వచ్చింది. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణవాసుల నుంచి రూ. 1235 కోట్ల వసూలు చేసిన కార్పొరేషన్లు గత ఏడాది అంటే 2021బి 22 సంవత్సరంలో రూ.1412 కోట్ల వసూలు చేయడం గమనార్హం. ప్రజలపై ఎంతో జాలి, దయ ఉన్నట్టు బిల్డప్ ఇస్తూ గతంలో ఉన్న బకాయిలను నెలాఖరులోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం మెహర్బానీ చూపించింది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అయితే తెచ్చింది కానీ తప్పనిసరని మాత్రం చెప్పలేదు. స్థానిక సంస్థలు ప్రత్యేక తీర్మానం ద్వారా గతంలోని ఆస్తి పన్ను వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీనితో అన్ని రాష్ట్రాలు పాత ఆస్తి పన్ను విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక ఏపీ మాత్రమే ఇందుకు మినహాయింపుగా ఉంది. ఎడాపెడా అప్పులు చేస్తున్న వైసీపీ సర్కార్ అవకాశం ఉన్న చోటల్లా జనాన్ని బాదేస్తోంది. కేంద్ర చట్టాన్ని జగన్ మాత్రమే తూ.చ.తప్పకుండా అమలు అమలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఈ పన్నుల బాధలతో ప్రజలు విసిగి వేసరిపోయి ఉన్నారు బుద్ధి చెప్పడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అంతే.

## స్టాక్ మార్కెట్లలో అప్ ట్రెండ్ ధోరణి

కార్పొరేట్ రంగ రాబడులు ఎక్కువగా ఉండడం. క్రూడ్ ఆయిల్ ధరలు పడిపోవడం. ప్రపంచవ్యాప్తంగా సానుకూలంగా ఉండడంతో ఐదు సెషన్లతో పోల్చుకుంటే షేర్ మార్కెట్లలో అప్ ట్రెండ్ ధోరణి కనిపిస్తోంది. అంతేకాకుండా మంచి లాభాలను కూడా గడించాయి. భారతీయ షేర్ మార్కెట్లో గత వారంలో సంభవించిన నష్టాలను అధిగమించి వారాంతంలో 2.5% లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ లు 145 7.38 పాయింట్లు లేదా 2.4% తోడై 61,112.44 పాయింట్ల వద్ద ముగిసింది. అలాగే నిఫ్టీ 440.9 పాయింట్లు లేదా 2.50 శాతం పాయింట్లు లాభపడి 18, 065 పాయింట్లు వద్ద ముగిసింది. బెంచ్ వర్క్ సూచిలతో పోల్చుకుంటే మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 2.6, 2.4% పాయింట్లు పెరిగాయి. అన్ని సెక్టార్ల సూచీలు లాభాల బాటలోనే పయనించాయి. నిఫ్టీ పి ఎస్ యు బ్యాంక్ అయితే మరింతగా అంటే 7.3% లాభ పడింది. లాభాలు పొందిన రంగాలలో రియల్ ఎస్టేట్ రంగం ఐదు శాతం, ఇన్ఫ్రా సుచీలు 3.6 శాతం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం సుచీ లు 3.3 శాతం లాభపడ్డాయి. భారతదేశ షేర్ మార్కెట్లలో విదేశీ పెట్టు బడులు బాగా పెరిగాయి. విదేశీ మదుపరులు రూ.5,395.13 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేస్తే స్వదేశీ మదుపరులు రూ. 216.57 కోట్లు విలువైన పెట్టుబడులను మార్కెట్లో పెట్టుబడులుగా పెట్టారు. అమెరికన్ డాలర్ తో పోల్చుకుంటే 81.83 గా ఉన్న భారత రూపాయి రూ.82 కు దిగజారింది. ఏప్రిల్ నెలలో పరిస్థితి గమనిస్తే సెన్సెక్స్ 3.6 శాతం, నిఫ్టీ నాలుగు శాతం, స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ క్యాప్ సూచీలు వరుసగా ఏడు శాతం, ఐదు శాతం లాభాలను పొందాయి.2023లో నాలుగో త్రై మాసం వచ్చే ఫలితాలు స్టాక్ మార్కెట్లకు మరింత ఉతమిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెలవుల పెద్దగా లేని వారంలో అమెరికా ఫెడరల్ బ్యాంక్ సమావేశం, నాలుగో త్రైమాసిక ఫలితాలపై మార్కెట్ ధోరణి ఆధారపడి ఉంటుంది. ఆర్థిక రంగంలో అనిశ్చిత పరిస్థితులను నెలకొని ఉన్నప్పటికీ అమెరికన్ ఫెడరల్ బ్యాంకు వడ్డీ రేట్లను 25 పాయింట్లు పెంచవచ్చునని భావిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి చీకట్లు మెల్లమెల్లగా విచ్చుకుంటున్న నేపథ్యం అమెరికా పెట్టుబడిదారుల్లో ఆశలు చిగురింపజేశాయి. అదే సమయంలో ఈ మహమ్మారి వల్ల మార్కెట్ల పురోగతి ఎంతగా స్తంభించిందో కూడా అమెరికా తెలియజేస్తున్నది. అదానీ, హిండెన్ బర్గ్ వివాదంపై సెబీ తీసుకున్న చర్యలు, సుప్రీంకోర్టు నియమించిన కమిటీ నిపుణుల కమిటీ విచారణ కూడా పెట్టుబడిదారుల్లో గట్టి నమ్మకాన్ని కలిగించాయి. నగదు మార్కెట్లో అంతర్గతంగా సానుకూల వాతావరణ కనిపించినప్పటికీ గడిచిన వారంలో కొన్ని సెక్టా ర్లలో ట్రేడింగ్ ఏమంత ఆశాజనకంగా లేదు. ఏప్రిల్ నెలలో లాభాలు గడించినప్పటికీ గత నెలలో 74 శాతం ఉన్న ట్రేడింగ్ 64% దిగువకు వచ్చింది. అయితే సగటున 75 శాతం గా నమోదయింది. మార్కెట్లో కూడా అదే రకమైన పరిస్థితి కనిపించింది. మార్కెట్ రోల్ ఓవర్స్ గత నెలలో 92 శాతంగా ఉంటే ఏప్రిల్ లో 90% గా కనిపించింది.



చెరుకూరి కుటుంబరావు

## పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి: కిమిడి కళా వెంకట్రావు

జగన్ రెడ్డి విద్యుత్ రంగాన్ని తన అవినీతికి, లూటీకి ఒక అవకాశంగా మార్చుకున్నాడు. విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో వేలాది కోట్ల రూపాయలు కాంట్రాక్టులను తన బినామీలకు, అస్మదీయులకు కట్టబెడుతూ విద్యుత్ వినియోగ దారులను బలిచేస్తున్నాడు. రూ.3,082 కోట్ల సర్దుబాటు ఛార్జీలతో కలిపి సరఫరా నష్టాల పేరుతో మరో రూ.456 కోట్లు కలిపి మొత్తం రూ.3,538 కోట్లు వినియోగదారుల నుంచి వసూలు చేయాలనుకోవడం అన్యాయం, అక్రమం. ఇప్పటికే 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి, అవసరం లేకున్నా హిందుజాకు చెల్లించేందుకు రూ.2,800 కోట్లు చెల్లించి వినియోగదారులపై రూ.57,000 కోట్ల భారాలు మోపారు. అంతేకాకుండా తన బినామి కంపెనీ అయిన షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కు ఒక్క ఏపీడీసీఎల్ పరిధిలోనే రూ.2,629 కోట్లు విలువైన బిల్లులు చెల్లించారు. రూ.70 వేలు ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ధరను రూ.1.30 లక్షల కు పెంచి కొనుగోలు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యుత్ డిస్కంలు తిరిగి లేవలేని అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. 2019లో టిడిపి అధికారం దిగిపోయే నాటికి రూ.18,022 కోట్ల అప్పుల్లో ఉన్న డిస్కంలు 2022 డిసెంబర్ నాటికి అవి రూ.50,004 కోట్లకు చేరుకున్నాయి. అంటే. జగన్ రెడ్డి మూడున్నరేళ్లలో రూ.31,981 కోట్లు డిస్కంల పేరుతో అప్పులు చేశారు. ప్రభుత్వం డిస్కంలకు సబ్సిడీ బకాయిలు రూ.31,277 కోట్లు చెల్లించలేదు. 2019-22 మధ్య కాలంలో బహిరంగ మార్కెట్ లో రూ. 12,200 కోట్లుకు ఎక్కువ రేట్లతో విద్యుత్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ లో ఉన్న హందుజా భూములను జగన్ రెడ్డికి కట్టబెట్టి అందుకు క్విడ్ ప్రోకో కింద ఆ కంపెనీకి ప్రభుత్వం అవసరం లేకున్నా రూ. 1234 కోట్లు అప్పు తెచ్చి చెల్లిస్తోంది. జగన్ రెడ్డి లూటీ, అవినీతికి విద్యుత్ వినియోగదారులు బలి అవ్వాలా? డిస్కంలకు చెల్లించాల్సిన ప్రభుత్వ బకాయిలపై ఈఆర్సీ దృష్టిపెట్టకుండా వినియోగదారులపై భారాలు మోపడం ఎంతవరకు న్యాయం? ప్రభుత్వ విద్యుత్ సంస్థల నుండి విద్యుత్ ఉత్పత్తి వాటి సామర్థ్యం మేరకు చేయకుండా ఆపి వేసి, కమీషన్ల కోసం అధిక ధరలకు బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొంటున్నారు. చంద్రబాబునాయుడు ఐదేళ్లలో రూ.10 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నెలకొల్పి ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి తీసుకెళ్లారు. 7 వేల మెగావాట్ల సోలార్, విండ్ విద్యుత్ ప్లాంట్లను నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడిది. నాలుగేళ్లలో విద్యుత్ రంగానికి జగన్ రెడ్డి చేసిందేమిటి? జగన్ అధికారం చేపట్టిన తర్వాత గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లపై దాడులు చేయించాడు. మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేశారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటించారు. సోలార్, విండ్ పీపీఏలను రద్దు చేశారు. వారు సరఫరా చేసిన విద్యుత్ కు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. పెట్టుబడులు పెట్టిన పారిశ్రామిక వేత్తలు కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చింది. రెన్యువబుల్ ఎనర్జీలో రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉండగా నేడు అధమ స్థానానికి పడిపోయింది. ప్రపంచ దేశాల ముందు మనం తలదించుకోవాల్సి వచ్చింది. ఏకంగా జపాన్ అంబాసిడర్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి ఇటువంటి చర్యలు పెట్టుబడిదారుల విశ్వసాన్ని దెబ్బతీస్తాయని వాపోయారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని లోటులోకి నెట్టాడు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విద్యుత్ కోతలు. మన అవసరాల కోసం ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనాల్సిన దుర్భర పరిస్థితి. వినియోగదారులకు అందిస్తున్న సేవలు అంతంత మాత్రమే. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంటు 6-7 గంటలు కూడా ఇవ్వడం లేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం తప్పదు.



కిమిడి కళావెంకట్రావు
విద్యుత్ శాఖా మాజీ మంత్రి

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగనాసురుని పాలనలో సొంత వైసిపి పార్టీ కార్యకర్తలే నమ్మడం లేదని ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారు. జగన్ పాలనలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు. ఇసుక మాఫియా. లిక్కర్ మాఫియా. ఇలా ఎన్నో అరాచకాలతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం అయ్యింది. - మాదినేని ఉమామహేశ్వరనాయుడు.

## ఆదిరెడ్డి అప్పారావు, శ్రీవివాస్‌ల అరెస్ట్ దుర్మార్గం: అచ్చెన్నాయుడు



వైసీపీ కేడీలకు సీఐడీ అధికారులకు తేడా లేకుండా పోయిందని టీడీపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ కేడీలు టీడీపీ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. సీఐడీ అధికారులు సోదాల పేరుతో టీడీపీ నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నేతలు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీవివాస్‌ల అక్రమ అరెస్ట్ దుర్మార్గమన్నారు. జగన్.....ఆదిరెడ్డి కుటుంబం నీతి నిజాయితీ ఏంటో రాజమండ్రి ప్రజల్ని అడగండి చెబుతారని.జగన్ ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసినా భయపడేది లేదన్నారు. జగన్ అరాచక ప్రభుత్వాన్ని గోదావరి నదిలో కలిపేంతవరకు విశ్రమించేది లేదని, అరెస్టు చేసిన ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీలను అణగదొక్కేందుకు జగన్ రెడ్డి కుట్ర: యనమల రామకృష్ణుడు



జగన్మోహన్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు తెలుగుదేశం పార్టీ భయపడదని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. అక్రమ కేసులు, అరెస్టులకు భయపడి ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గమన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనపై పోరాటం ఆపేదే లేదని హెచ్చరించారు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ కుటుంబసభ్యుల అక్రమ అరెస్ట్ పిరికిపంద చర్య అన్నారు. ఆదిరెడ్డి అప్పారావు, వాసు చిట్ ఫండ్ కంపెనీ నిర్వహించడం జగన్ దృష్టిలో నేరమా? వాళ్లేమీ జగన్మోహన్ రెడ్డిలా సూట్ కేసు కంపెనీలు పెట్టి వేల కోట్లు దోచుకోలేదే? రాజకీయ లబ్ధి కోసం సొంత బాబాయ్ ని గొడ్డలివేటుకు బలిచేయలేదే? ఏం తప్పు చేశారని వారిని అరెస్ట్ చేశారు? సీఐడీని అడ్డుపెట్టుకుని ఎంతమందిని అరెస్ట్ చేస్తారు? అని సూటిగా ప్రశ్నించారు. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదిరెడ్డి భవానీ టీడీపీకి ఓటు వేయకుండా అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించారన్నారు. అది విఫలం కావడంతో కక్ష పెట్టుకున్నారని మండిపడ్డారు. దీనికితోడు రాజమండ్రిలో జరగనున్న మహానాడు నిర్వహణలో ఆదిరెడ్డి కుటుంబం చురుగ్గా పాల్గొనకూడదని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తండ్రి వైఎస్ లాగే జగన్ కూడా బీసీలను అణగదొక్కుతున్నారన్నారు. బీసీలపై దౌర్జన్యకాండకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ బీసీలను నేతలుగా తయారుచేస్తే జగన్ వారికి రాజకీయ అవకాశాలు దూరం చేస్తున్నారని విమర్శించారు. బీసీలంటే జగన్‌కు ఎందుకంత చిన్నచూపు?బీసీలు నేతలుగా ఎదగకూడదా? బీసీలు వ్యాపారం చేసుకోకూడదా? అని తనదైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీల ఇళ్లు ధ్వంసం చేశారు. వారి భూములు బలవంతంగా లాక్కున్నారు. అక్రమ అరెస్టులతో వేధిస్తున్నారు. ఆదిరెడ్డి భవానీ కుటుంబసభ్యుల అరెస్ట్‌కు జగన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.

## బీసీ అనే పేరు వింటే జగన్‌కు ఎందుకంత బీపీ ?: పంచుమర్తి అనురాధ



టీడీపీ నేతలు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్‌ల అక్రమ అరెస్టును ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఖండించంఆరు. బీసీ అనే పేరు వింటే జగన్‌కు ఎందుకంత బీపీ ? అని ప్రశ్నించారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు, అక్రమ కేసులు నిత్యకృతమయ్యాయన్నారు. తాత రాజారెడ్డి నుంచి మనవడు జగన్ వరకు అంతా బీసీలపై కక్ష్య సాధిస్తున్నారన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో బీసీలకు జరిగిన న్యాయం కంటే జరిగిన అన్యాయమే ఎక్కువ. బీసీల్ని ఆర్థికంగా రాజకీయంగా అణిచివేస్తున్న జగన్‌కు బుద్ధి చెప్పేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను పవర్ నుంచి దింపేసి బీసీల పవర్ ఏంటో చూపుతామన్నారు. బీసీ ద్రోహి జగన్‌ను రాష్ట్రం నుంచి సాగనంపుతామన్నారు.

## రజనీకాంత్‌పై వైసీపీ విమర్శలకు సీఎం జగన్ క్షమాపణ చెప్పాలి: చంద్రబాబు



జగన్ ప్రభుత్వం పై రజనీకాంత్ చిన్న విమర్శ చేయకపోయినా ఆయనపై వైసీపీ నీచపు వ్యాఖ్యలకు సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. అన్నగారి శత జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయనతో తన అనుబంధాన్ని...అనుభవాలను పంచుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌పై వైసీపీ మూకల అసభ్యకర విమర్శల దాడి అభ్యంతరకరం, దారుణమన్నారు. సమాజంలో ఎంతో గౌరవం ఉండే రజనీ కాంత్ లాంటి లెజెండరీ పర్సనాలటీపై కూడా వైసీపీ నేతలు చేస్తున్న నీచ వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగిస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ పోకడలపై ఆయన చిన్న విమర్శ చేయలేదు...ఎవరినీ చిన్న మాట అనలేదు. పలు అంశాలపై కేవలం తన అభిప్రాయాలు పంచుకున్నారన్నారు. అయినా తీవ్ర అహంకారంతో ఆయనపై చేస్తున్న అర్థం లేని విమర్శలను తెలుగు ప్రజలు ఎవరూ సహించరన్నారు. శిఖరం లాంటి వ్యక్తిత్వం కలిగిన రజనీ క్యారెక్టర్‌పై వైసిపి పార్టీ నేతల విమర్శలు ఆకాశంపై ఉమ్మి వేయడమే. నోటిదూల నేతలను జగన్ అదుపులో పెట్టుకోవాలన్నారు.జరిగిన దానికి క్షమాపణ చెప్పి తమ తప్పు సరిదిద్దుకోవాలని హెచ్చరించారు.

## వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



రాష్ట్రానికి అరిష్టంగా తయారైన వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. గజపతినగరం మండలంలోని మధుపాడ గ్రామంలో శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లెంక సత్యనారాయణ, లెంక చిన్నంనాయుడు గోవింద, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**అచ్యుతాపురం:** మండలం పూడిమడక గ్రామంలో సోమవారం టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలను నిర్వహించారు. టిఎన్టి యు సి ప్రధాన కార్యదర్శి కొండబాబు, గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నేత మేరుగ బాపునాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోటీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎం. వెంకటరావు, ఎం. మహేష్, ధోని ధోని, చేపల తాతరావు, ఎం. ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**కావలిలో..**



కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మే డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా టి ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించి, కార్మికులందరికీ మేడే శు భాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి. జై తెలుగుదేశం. జై జై తెలుగుదేశం. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"ఈ కేసులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ తీసుకున్న నిర్ణయం హృదయాన్ని కదిలించింది. జ్యుడీషియల్ సర్వీస్ పరీక్ష రాయాలనుకున్న దివ్యాంగుడికి ఈ తీర్పు గొప్ప ఉపశమనం కల్పించింది. ఆ వ్యక్తికి సకాలంలో న్యాయం అందించడం ఎంతో తృప్తినిచ్చింది" - కిరణ్ రిజిజు



# ఊరట లేని సిసోడియా

## మరో పదిరోజులు జ్యుడీషియల్ కస్టడీలోనే!

న్యూఢిల్లీ - ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడైన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఊరట లభించలేదు. ఆయన జ్యుడీషియల్ కస్టడీని సోమవారం సీబీఐ న్యాయస్థానం పొడిగించింది. ఆయన జ్యుడీషియల్ కస్టడీని కోర్టు మే 12 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో తనకు విముక్తి లభిస్తుందని భావించిన సిసోడియాకు ఎదురుదెబ్బ తప్పలేదు. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నప్పటికీ సిసోడియాపై విచారణ పూర్తయిందని సీబీఐ కోర్టుకు తెలిపింది. సిసోడియాకు చార్జిషీటు కాపీని అందించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. అంతకుముందు మంగళవారం సిసోడియా బెయిల్ పిటిషన్‌పై కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన రెండో చార్జ్ షీట్‌లో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పేరును చేర్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 7ఎ, 8, ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) 120(బి), 420 కింద అతనిపై అభియోగాలు మోపారు. ఎక్సైజ్ పాలసీ స్కామ్‌లో సిసోడియా భాగస్వామ్యాన్ని దర్యాప్తులో వెల్లడైంది. ప్రత్యేకించి అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం ఇది "అధికారిక చర్యకు సంబంధించి



చట్టపరమైన వేతనం కాకుండా ఇతర సంతృప్తిని పొందడం" గురించి వ్యవహరిస్తుంది. ఆరోపించిన ఎక్సైజ్ కుంభకోణంలో సిబిఐ, ఇడి దాఖలు చేసిన అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియా జ్యుడిషియల్ కస్టడీని సోమవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టు పొడిగించింది. సీబీఐ కేసులో సిసోడియా కస్టడీని ఏప్రిల్ 27 వరకు, ఈడీ కేసులో ఏప్రిల్ 29 వరకు ప్రత్యేక న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ కస్టడీని పొడిగించారు. ఇప్పుడు రద్దు చేయబడిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 రూపకల్పన, అమలులో అవినీతికి సంబంధించి మనీష్ సిసోడియాను ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసింది.

## రెండు పోస్టల్ గ్రూపుల గుర్తింపు రద్దు

న్యూఢిల్లీ - 2020-21 రైతుల ఆందోళనకు సిపిఎం, దాని కార్మిక విభాగం సీఐటీయుకు నిధులు అందించినందుకు తపాలా శాఖ ఎంప్లాయీస్ ఫెడరేషన్, దానిలోని సంఘటిత యూనియన్లలో ఒకదాని గుర్తింపును రద్దు చేసిన తర్వాత కేంద్రం పగతీర్చుకోవడం, ప్రతీకార రాజకీయాలని ఆరోపించింది. ఏప్రిల్ 27న ది హిందూలో ఈ సమాచారం వచ్చింది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ (ఎన్ఎఫ్‌పీఈ) గత ఆఫీస్ బేరర్లు, దాని భాగమైన ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రూప్ ఈ (ఏఐపీఈయు)తో గుర్తింపు పొందలేదు. ప్రభుత్వ చర్య ఏకపక్షమని కలకత్తా హైకోర్టులో ఫెడరేషన్ దానిని సవాలు చేసింది. ఏప్రిల్ 26న జారీ చేసిన గుర్తింపు రద్దు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఎం రాజ్యసభ సభ్యుడు బినోయ్ విశ్వం శనివారం సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. 1920లో ఏర్పడిన పురాతన యూనియన్లలో ఏఐపీఈయు ఒకటని, ఎన్ఎఫ్‌పీఈ ఈ రంగంలో అతిపెద్ద యూనియన్లలో ఒకటని, ఆర్ఎస్ఎస్ అనుబంధ భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎమ్ఎస్) చేసిన ఫిర్యాదు కారణంగా వారి గుర్తింపును రద్దు చేయడం ప్రతీకార ప్రతీకార రాజకీయాలకు దారి తీస్తుందని రాశారు.

## 14 మొబైల్ యాప్‌లపై నిషేధం



ఉగ్రవాదులు వినియోగిస్తున్నారని 14 మొబైల్ యాప్‌లను కేంద్రప్రభుత్వం బ్లాక్‌లిస్టులో పెట్టింది. తీవ్రవాద కార్యకలాపాలపై అణిచివేతలో భాగంగా పాకిస్తాన్ నుంచి సూచనల స్వీకరించేందుకు ఉగ్రవాద గ్రూపులు ఎక్కువగా జమ్మూ, కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఉపయోగించే 14 మొబైల్ మెసెంజర్ యాప్‌లను ప్రభుత్వం బ్లాక్ చేసింది. భద్రత, నిఘా సంస్థల సూచన మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000లోని సెక్షన్ 67ఏ కింద ఈ యాప్‌లు నిషేధించినట్లు అధికారి తెలిపారు.

## నిధుల సమీకరణపై అమృత్‌పాల్ మౌనం



న్యూఢిల్లీ - నెల రోజుల వేట తర్వాత ఏప్రిల్ 23న అరెస్టయిన ఖలిస్థాన్ అనుకూల బోధకుడు అమృత్‌పాల్ సింగ్ తన నిధుల మూలాలను వెల్లడించడానికి నిరాకరించాడని, ఇది శాంతి భద్రతలకు ప్రమాదకరమని పంజాబ్ పోలీసు వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. అమృతపాల్ సింగ్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేసినప్పటి నుంచి అస్సాంలోని దిబ్రూగఢ్‌లోని అత్యంత భద్రతతో కూడిన జైలులో ఉంచారు. పోలీసు వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, ఖలిస్తానీ సానుభూతిపరుడు, వారిస్ పంజాబ్ డి ఔట్‌ఫిట్ అధినేత, అమృతపాల్ సింగ్ కూడా మాదక ద్రవ్యాల సమస్యపై, పంజాబ్‌లో పోరాడటానికి తాను సహాయం చేయగలనని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అతను మళ్లీ మద్దతును పెంచుకోవడానికి స్వేచ్ఛగా లేడని నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అతను శాంతియుత ఉద్యమాన్ని ప్రారంభించి, మద్దతు కూడగడితే అది ప్రమాదకరం. అలా జరగకుండా మనం ఆపాలి" అని ఒక అధికారి తెలిపారు. 'అతను తిరిగి వచ్చి తాను చేస్తున్న పనులు చేయడం ప్రారంభిస్తాడు. అతను చాలా కాలం పాటు ఈ పోరాటం చేయాలనుకుంటున్నాడు.

## ఇక విడాకులు సులభం!

### 142వ అధికరణపై సుప్రీంకోర్టు తీర్పు



న్యూఢిల్లీ - ప్రపంచ కార్మికులంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే మేడే రోజు సుప్రీంకోర్టు విడాకులకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. విడాకుల ప్రక్రియను ధర్మాసనం మరింత సులభతరం చేసింది. విడాకుల కోసం 6 నెలలు వేచి చూడాల్సిన అవసరం లేదని కోర్టు అభిప్రాయపడింది. దంపతులు కోరుకుంటే వెంటనే విడాకుల మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. వివాహ బంధం మెరుగుపర్చుకోవడానికి అవకాశం లేని కేసుల్లో వెంటనే విడాకులు మంజూరు చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఆర్టికల్ 142 ప్రకారం ప్రత్యేక అధికారాలను ఉపయోగించి సుప్రీం ఈ తీర్పు వెల్లడించడం గమనార్హం. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెల్లడించింది. ఈ బెంచ్‌లో జస్టిస్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ జేకే మహేశ్వరి సభ్యులుగా ఉన్నారు. హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం.. వైవాహిక బంధంలో తలెత్తిన మనస్పర్థల వల్ల విడాకులకు దరఖాస్తు చేసుకున్న జంటలకు ఆరు నెలల గడువు ఇస్తారు. ఈ ఆరు నెలల్లో భార్యాభర్తలిద్దరూ మనసు మార్చుకుని విడాకులపై వెనక్కి తగ్గితే వారి వైవాహిక బంధం నిలబడుతుందనే సదుద్దేశంతో ఈ ఆరు నెలల సమయాన్ని జంటలకు ఇస్తారు. ఆరు నెలల తర్వాత కూడా సదరు జంట విడాకులు తీసుకునేందుకే మొగ్గుచూపితే న్యాయస్థానం ఆ జంటకు విడాకులు మంజూరు చేస్తుంది.

## ఆంక్షలతో ద్రవ్యమార్పిడిపై ఢిల్లీ, మాస్కో ప్రత్యామ్నాయ మార్గం

న్యూఢిల్లీ - మాస్కోపై పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల మధ్య అవాంతరాలు లేని చెల్లింపుల కోసం భారత్, రష్యా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఇందుకోసం రూపే, మీర్ కార్డులు అంగీకరించే అవకాశాన్ని పరిశీలిస్తున్నాయి. వాణిజ్యం, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, సాంస్కృతిక సహకారం ((ఐఆర్ఐజీసీ - టీఈసీ)పై ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి అంతర్గత ప్రభుత్వ కమిషన్ సమావేశంలో ఈ కార్డుల ఆమోదాన్ని అనుమతించే అవకాశాన్ని అన్వేషించడానికి చర్చించి అంగీకరించినట్లు వర్గాలు తెలిపాయి.

## వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు



న్యూఢిల్లీ - అంతర్జాతీయంగా తగ్గుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా సోమవారం కమర్షియల్ ఎల్‌పిజి ధరలు కిలోకు రూ.171.5 తగ్గినట్లు పీటీఐ నివేదించింది. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర ఇప్పుడు ఢిల్లీలో రూ. 1,856.5 అని ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు తెలిపాయి. ఏప్రిల్ 1న 19 కిలోల సిలిండర్‌పై రూ.91.5 తగ్గించారు. పెట్రోలియంచ, చమురు మార్కెటింగ్ కంపెనీలు ఈ ఏడాది మార్చి 1న వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను యూనిట్‌కు ర.ూ.350.50. దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ ధరలను యూనిట్‌కు రూ. 50 చొప్పున పెంచినట్లు ఎన్‌డీటీవీ నివేదించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

మా అధ్యక్ష కార్యాలయంలోకి శత్రుమూకలు ప్రవేశిస్తే.. నేడు మేము ఇక్కడ ఉండేవాళ్లం కాదు. బాంకోవా స్ట్రీట్ వద్ద కట్టుదిట్టమైన ప్రతిఘటన బలగాలు ఉండటం వల్ల ఒక్కరు కూడా ఖైదీలుగా మారలేదు.

- జెలెన్‌స్కీ ఉక్రెయిన్ అధ్యక్షుడు



# మయన్మార్‌ను ఆవరిస్తున్న చైనా మేఘం!

## మిలటరీ ఆధునికీకరణ, కోకో ద్వీపంలో నిర్మాణం

నెపయితవ్ - అండమాన్, నికోబార్ దీవులకు సమీపంలో ఉన్న మయన్మార్‌లోని గ్రేట్ కోకో దీవులలో ఎయిర్‌స్ట్రిప్, ఎయిర్‌క్రాఫ్ట్ హ్యాంగర్, సైనిక ఆధునీకరణలో చైనా నిమగ్నమైందని తెలుస్తోంది. బంగాళాఖాతంలోని చిన్న, మారుమూల ద్వీపం 1990ల నుంచి చైనాకు ఆసక్తి కేంద్రంగా ఉంది. ఇక్కడ అది గూఢచార సదుపాయాన్ని తయారు చేసిందని గార్డియన్ పత్రిక పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో తీసిన ద్వీప ఉపగ్రహ చిత్రాలు సైనిక ఆధునికీకరణ, కొత్తగా విస్తరించిన 2,300 మీటర్ల రన్‌వే, ఒక రాడార్ స్టేషన్, రెండు కొత్త హ్యాంగర్ల సంకేతాలను చూపుతున్నాయి. అంతేకాకుండా, మార్చి నుంచి వచ్చిన కొత్త చిత్రాలు ద్వీప దక్షిణ కొనపై ల్యాండ్



క్లియరింగ్ ప్రయత్నాల రుజువును చూపుతాయి, ఇది మరిన్ని నిర్మాణ పనుల సంభావ్యతను సూచిస్తుంది. గ్రేట్ కోకో ఐలాండ్‌లోని రన్‌వే గత దశాబ్దంలో పొడిగించబడింది. ఇటీవలి సంవత్సరాల్లో చైనా ఇంజనీర్లు, సైనిక సిబ్బంది ఈ దీవుల్లో కనిపించారని నివేదికలు తెలిపాయి. గ్రేట్ కోకో ద్వీపం 11 కి.మీ పొడవుతో సాపేక్షంగా చిన్నదైనప్పటికీ దాని స్థానం వ్యూహాత్మకంగా ముఖ్యమైనది. ఇది ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే షిప్పింగ్ లేన్లలో ఒకటైన మలక్కా జలసంధికి దగ్గరగా ఉండటమే కాకుండా భారతీయ నౌకాదళం, వైమానిక దళ స్థావరాలను కలిగి ఉన్న అండమాన్, నికోబార్ దీవులకు సమీపంలో ఉంది. ద్వీపంలో చైనీస్ తరలింపు గూఢచర్యం, గూఢచార భాగస్వామ్యం ద్వారా గూఢచార సేకరణ నుంచి బీజింగ్ పొందగలదనే ఆందోళనలకు దారితీసింది. చిత్రాలు మయన్మార్ ద్వీపంలో చైనీస్ కార్యకలాపాలకు నిర్దిష్ట సాక్ష్యాలు చూపించనప్పటికీ, మయన్మార్ బీజింగ్‌తో సన్నిహిత సంబంధాలను కోరింది. తైవాన్‌పై దాని వాదనలకు మద్దతు ఇచ్చింది.

# ఉక్రెయిన్ యుద్ధ అంతానికి రహస్య శాంతి మిషన్ : పోప్

బుడాపెస్ట్ - ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధంలో రహస్య శాంతి "మిషన్" జరుగుతోందని పోప్ ఫ్రాన్సిస్ ఆదివారం వెల్లడించారు. ఆయన అంతకుమించి వివరాలు చెప్పలేదు.. రష్యాకు తీసుకెళ్లిన ఉక్రెయిన్ పిల్లలను తిరిగి తీసుకురావడానికి వాటికన్ సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. పోప్ ఫ్రాన్సిస్ ఆదివారం తన అపోస్టోలిక్ ప్రయాణం ముగింపులో బుడాపెస్ట్ విమానాశ్రయంలో హంగేరియన్ అధ్యక్షుడు కటాలిన్ నోవాక్ స్వాగతం పలికారు. 'నేను ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నా'నని ఫ్రాన్సిస్ హంగరీ నుంచి ఇంటికి వెళ్ళే మార్గంలో విలేకరుకు చెప్పారు. 'బహిరంగంకాని మిషన్ ఈ విషయంలో పనిచేస్తోంది. అది పనిపూర్తయిన తరవుఆత దాని గురించి మాట్లాడతా'నిన ఆయన చెప్పారు. ఈ వారాంతంలో బుడాపెస్ట్‌లో హంగేరియన్ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్ లేదా హంగేరీలోని రష్యన్ ఆర్థోడాక్స్ చర్చి ప్రతినిధితో చర్చల సందర్భంగా శాంతి కార్యక్రమాల గురించి మాట్లాడారా అని అడిగినప్పుడు ఫ్రాన్సిస్ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. గతేడాది రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసినప్పటి నుంచి ఉక్రెయిన్ పిల్లల బహిష్కరణ ఆందోళన కలిగిస్తోంది. హెూలీ




సీ ఇప్పటికే కొంతమంది ఖైదీల మార్పిడికి మధ్యవర్తిత్వం వహించడంలో సహాయపడిందని, కుటుంబాలను తిరిగి కలపడానికి మానవపరంగా సాధ్యమయ్యేదంతా చేస్తామని ఫ్రాన్సిస్ చెప్పారు. "అన్ని మానవ యత్నాలు సహాయపడతాయి. క్రూరత్వ చిహ్నాలు సహాయం చేయ'వని ఆయన వ్యాఖ్యానించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, రష్యా పిల్లల కమీషనర్లకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ మార్చిలో అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. రష్యా ఎటువంటి తప్పు చేయలేదని ఖండించింది, వారి భద్రత కోసం పిల్లలను తరలించామని వాదిస్తోంది.

## దాడుల్లో మృతిచెందిన బాలల అంతమసంస్కారాలు

కైవ్ - రష్యన్ క్షిపణుల దాడిలో మరణించిన ఉక్రెయిన్ పిల్లల అంతిమసంస్కారాన్ని శోకసంద్రాల మధ్య ఆదివారం నిర్వహించారు. సెంట్రల్ ఉక్రెయిన్‌లోని ఉమన్‌లో జరిగిన అంత్యక్రియల సందర్భంగా శు క్రవారం తెల్లవారుజామున నివాస భవనంపై రష్యా దాడిలో షల్యా(11), కిరియుషా (17) మరణించారు. ఈ మధ్య ఉక్రేనియన్ నగరంపై రష్యా క్షిపణి దాడిలో మరణించిన పిల్లలకు, ఇతరులకు అంతిమసంస్కారం సమయంలో పెద్దయెత్తున విలపిస్తూ పెద్దసంఖ్యలో ప్రజలు నివాళులర్పించారు. వారి మృతదేహాలను శవపేటికల్లో అమరుస్తున్న సమయంలో పెద్దయెత్తున కన్నీటి వీడ్కోలు పలికారు. శుక్రవారం జరిగిన దాడిలో దాదాపు 23 మంది బాధితులు ఉమన్‌లోని అపార్ట్‌మెంట్ భవనంపైకి రెండు క్షిపణులు దూసుకెళ్లడంతో మరణించారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులున్నారని ఉక్రెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రి ఇహెూర్ క్లిమెంకో తెలిపారు.

## సిరియాలో ఐఎస్ నాయకుడు టర్కీ ఇంటెలిజెన్స్ చేతిలో హతం

ఇస్తాంబుల్ - అనుమానిత ఇస్లామిక్ స్టేట్ నాయకుడిని టర్కీ గూఢచార సేవలు సిరియాలో హతమార్చాయి. ఈ విషయాన్ని టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ ఆదివారం ప్రకటించారు. మరణించిన ఇస్లామిక్ స్టేట్ నాయకుడు అబూ హుస్సేన్ అల్-ఖురాషీగా గుర్తించారు. టర్కీలో ఇస్లామిక్ స్టేట్ కార్యకలాపాలను నిర్వహించేందుకు అతను నియమితుడయ్యాడు.

## చర్చలు విఫలమైతే అంతిమ నష్టం ఇమ్రాన్‌కే! : పాక్ ప్రభుత్వం

ఇస్లామాబాద్ - మే 14లోగా జాతీయ అసెంబ్లీని రద్దు చేయాలనే మాజీ ప్రధాని, పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ డిమాండ్‌ను అసాధ్యమని పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టంచేసింది. ప్రస్తుతం ప్రభుత్వం, ఇమ్రాన్ మధ్య జరుగుతున్న

చర్చలు విఫలమైతే అంతిమంగా నష్టపోయేది పిటిఐ మాత్రమేని పాలకపక్షం ప్రకటించింది. పాకిస్తాన్ ముస్లిం లీగ్ (పీఎంఎల్‌యు) నేతృత్వంలోని ఫెడరల్ సంకీర్ణం, పిటిఐ మధ్య మంగళవారం జరగనున్న మూడోరౌండ్ చర్చలకు ముందు, ఇమ్రాన్ తుపాకీ చూపి చర్చలు జరపలరేని ప్రభుత్వం ఖాన్‌కి తెలిపింది.

# కాల్పుల దారి కాల్పులదే, విరమణ దారి విరమణదే!

## సూడాన్‌లో ఉపశమించని పరిస్థితి

ఖార్టూమ్ - సూడాన్‌లో జరుగుతున్న పోరాటంలో కాల్పుల విరమణకు ఇద్దరు జనరల్స్ అంగీకరించినప్పటికీ కాల్పుల హెూరు కొనసాగుతూనే ఉంది. సూడాన్ పోరాడుతున్న జనరల్స్, సాయుధ దళాల చీఫ్ జనరల్ అబ్దేల్-ఫత్తా బుర్హాన్, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ పారామిలిటరీ గ్రూప్ అధిపతి జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దగాలో ఆదివారం కాల్పుల విరమణను పొడిగించడానికి అంగీకరించినప్పటికీ, పోరాటం మరింత తీవ్రమైంది.

ఆర్ఎస్ఎఫ్ దళాలను తరికొట్టేందుకు సూడాన్ సైన్యం వైమానిక దాడులు నిర్వహించిందని బిబిసి ఒక నివేదికలో తెలిపింది. ఖార్టూమ్‌లో ఇప్పటికీ మిలియన్ల మంది పౌరులు చిక్కుకున్నారు. 500 మందికి పైగా మరణించారు, అనేక వేల మంది గాయపడ్డారు. ఈ అంచనాల కంటే టోల్ చాలా



ఎక్కువగా ఉంటుందని వార్తా సంస్థలు నివేదించాయి. ఏప్రిల్ 15 న ప్రారంభమైన రాజధానిలో 70% పైగా ఆరోగ్య సౌకర్యాలు మూసివేయవలసి వచ్చినందున క్షతగాత్రులు ఎక్కడికీ వెళ్ళలేరు. బిబిసి జర్నలిస్ట్ పాల్ ఆడమ్స్ ఒక నివేదికలో సూడానీస్ మిలిటరీ ఖార్టూమ్ నుంచి ఆర్ఎస్ఎఫ్ దళాలను తరిమికొట్టడం చాలా కష్టమని అన్నారు.

## విమానాలు ఢీ: నలుగురు మృతి

మాడ్రిడ్ - ఈశాన్య స్పెయిన్‌లోని ఏరోడ్రోమ్ సమీపంలో ఆదివారం రెండు అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఢీకొన్న ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతి చెందారు. బార్సిలోనాకు ఉత్తరాన ఉన్న మోయా ఏరోడ్రోమ్ సమీపంలోని అటవీప్రాంతంలో అగ్నిమాపక సిబ్బంది ఒక విమానం మంటల్లో కాలిపోతున్నట్లు కనుగొన్నారు. చాలా తక్కువ ఎత్తులో ఎగురుతూ అది కూలిందని ప్రత్యక్ష సాక్షి తెలిపారు. పోలీసులు, పౌర విమానయాన అధికారులు ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. చాలా గంటల తర్వాత అగ్నిమాపక సిబ్బంది లోపల ఇద్దరు చనిపోయిన వ్యక్తులతో దెబ్బతిన్న రెండవ విమానాన్ని కనుగొన్నారు.

ఆరోగ్యం

చైతన్యరథం

https://www.telugudesam.org/



అల్లం, డ్రైఫ్రూట్స్ వేసిన పాలు తాగితే శరీరంలో వెచ్చదనం ఏర్పడి, జలుబు రాకుండా కాపాడుతుంది. అలాగే వేడినీటిలో తేనె, నిమ్మరసం కలిపి తాగితే జలుబు తగ్గే అవకాశం ఉంటుంది.

# గుప్పెడు వాల్‌నట్స్‌తో బోలెడు ప్రయోజనాలు



పరీక్షల్లో చదివినవి గుర్తుకురాకపోవడం, ఏకాగ్రత లేకపోవడం, మతిమరుపు వంటి సమస్యలను పలువురు యువతీ యువకులు ఎదుర్కొనడం చూస్తుంటాం. అయితే టీనేజర్లతో పాటు పెద్దలు సైతం రోజూ గుప్పెడు వాల్‌నట్స్ తీసుకుంటే ఏకాగ్రత పెరగడంతో పాటు జ్ఞాపకశక్తి మెరుగవు తుందని స్పానిష్ పరిశోధకులు చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. నిత్యం వాల్‌నట్స్‌ను తీసుకునేవారిలో మెదడు చురుకుగా పనిచేయడం, మానసిక పరిస్థితిలో పరిపక్వత రావడం వంటి అంశాలను గుర్తించామని జర్నల్ ఈక్లినికల్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయన వివరాలు వెల్లడించాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 తరహాలో అల్ఫా-లినోలెనిక్ ఫ్యాటీ ఆమ్లాలు ముఖ్యంగా వయోజనుల్లో మెదడు వృద్ధికి ఉపకరిస్తాయని పరిశోధకులు వెల్లడించారు. ఈ ఫ్యాటీ ఆమ్లాలతో మెదడులోని న్యూరాన్లు వృద్ధి చెంది, నూతన, పటిష్టమైన సినాప్సెస్ (నాడీకణాలు) వృద్ధికి దారితీస్తాయని అధ్యయనానికి నేతృత్వం వహించిన జోర్డి జుల్వెట్ చెప్పారు. బార్సిలోనాలోని 12 స్కూళ్లకు చెందిన 11 నుంచి 16 సంవత్సరాల లోపు వయసున్న 700 మంది విద్యార్థులపై పరిశోధన నిర్వహించిన అనంతరం ఈ వివరాలను వెల్లడించారు. బాలురు, బాలికలు యుక్తవయసులో క్రమం తప్పకుండా రోజూ వాల్‌నట్స్ తీసుకోవడం, కనీసం వారానికి మూడు సార్లు వీటిని తీసుకుంటే మెదడు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు ఏకాగ్రత సాధించడం తేలికవుతుందని పరిశోధకులు అరిద్న పినర్ పేర్కొన్నారు.

# పిల్లలకు కొవిడ్ బూస్టర్ వద్దు: డబ్ల్యూహెచ్ఓ



ఆరోగ్యంగా ఉన్న పిల్లలు, కౌమార బాలబాలికలు కొవిడ్-19 టీకాలు అదనంగా తీసుకోవాల్సిన అవసరం పెద్దగా లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజాగా సలహా ఇచ్చింది. అయితే, ఇతర టీకాలు మాత్రం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించింది. రోటావైరస్, తట్టు (మీజిల్స్), న్యూమోకాకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ లాంటి అత్యవసర సంప్రదాయ టీకాలతో పోలిస్తే పిల్లలు, కౌమార బాలబాలికల మీద కొవిడ్ టీకాల ప్రభావం చాలా తక్కువని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. ఆ కొవిడ్ 19 టీకాలను వైరస్ ముప్పు ఎక్కువగా ఉన్న వర్గాలకు కేటాయిస్తే మంచిదనీ పేర్కొన్నది. బడిలో కొత్తగా చేరబోయే బిడ్డలు సాధారణ టీచర్ల కంటే రోబోల దగ్గర పాఠాలు నేర్చుకోవడానికే ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్టు కాంకార్డియా విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం వెల్లడించింది. ఆ పరిశోధన కోసం.. పిల్లల ఎదురుగా సాధారణ ఉపాధ్యాయులతో పాటు రోబో టీచర్లనూ ఉంచారు. 'ఎంపిక మీ ఇష్టం' అని చెప్పారు. మెజారిటీ పిల్లలు రోబో మాస్టార్నే కోరుకున్నారు. ఈ అధ్యయనంలో అనా ఎలిసబెత్ బొమన్ అనే నిపుణురాలు ప్రధానపాత్ర పోషించారు.

బరువు తగ్గడం అనేది గుండె కవాటాల వ్యాధి, టైప్ 2 డయాబెటిస్ ముప్పును తగ్గిస్తుంది. అయితే, ఇలా బరువు తగ్గిన తర్వాత మళ్లీ, కొంత పెరిగినా కూడా, కనీసం ఐదేండ్ల వరకు ఆరోగ్యానికి వచ్చే ఇబ్బందేమీ లేదని నిపుణులు చెబుతున్నారు. 'సర్క్యులేషన్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ఈ విషయాన్ని తెలిపింది. బరువు తగ్గడానికి ఏ ప్రయత్నమూ చేయనివారి కంటే, ప్రయత్న పూర్వకంగా బరువు తగ్గించుకున్న వాళ్లలో సిస్టోలిక్ రక్తపోటు స్థాయులు, చెడు కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా ఉన్నాయట. అమెరికాకు చెందిన ఓ వెబ్‌సైట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. టాయిలెట్ సీట్ కంటే కూడా మళ్లీ మళ్లీ ఉపయోగించే నీళ్ల సీసాలపైనే బ్యాక్టీరియా 40 వేల రెట్లు అధికంగా ఉంటుంది. ప్రత్యేకించి, గ్రామ్ నెగెటివ్ రాడ్స్, బాసిల్లస్ అనే రెండు రకాల బ్యాక్టీరియాను కనుగొన్నారు. అందుకే ఈ బాటిళ్లను పరిశోధకులు ప్రయోగ శాలల్లో సూక్ష్మజీవులను వృద్ధి చేయడానికి ఉపయోగించే పెట్రీ డిష్‌తో పోల్చారు. ఇకనుంచీ నీళ్ల బాటిళ్ల వాడకంలో జాగ్రత్తగా ఉండాల్సిందే.



## ఆరోగ్య చిట్కాలు

1 దీర్ఘకాలం వాయు కాలుష్యానికి లోనైన 40, 50 ఏండ్ల మహిళల్లో శరీర పరిమాణం, బరువు పెరిగినట్టు వెల్లడైందని జర్నల్ డయాబెటిస్ కేర్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.




2 జుట్టు రాలడం, చుండ్రులాంటి సమస్యలకు వేప ఔషధంలా పనిచేస్తుంది. వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు అపారం. ఇవి చుండ్రును దరిచేరనీయవు.



3 నిద్రించే ముందు ఆహారపు అలవాట్లను సరిచేసుకోవడంతో పాటు రోజూ తగినంత నీరు తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా కుంగుబాటు సమస్యలనూ అధిగమించి చక్కటి నిద్రను సొంతం చేసుకోవచ్చు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"నాకు సినిమాల్లో ఇన్ని అవకాశాలు వచ్చాయంటే దానికి డ్యాన్స్ ప్రధాన కారణం. నా డ్యాన్స్ గురువుకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఏడాదికి ఒక్కరోజు మాత్రమే కాదు.. ప్రతి రోజూ డ్యాన్స్‌డేగానే భావించాలి. అదే మనం నృత్యానికి ఇచ్చే గౌరవం" - శ్రియ







2

విరూపాక్ష-2 ఉంటుందన్నారు చిత్ర దర్శకుడు కార్తీక్ దండు. ఈ చిత్ర ప్రభావం నుంచి ప్రేక్షకులు బయటకొచ్చే సమయానికి రెండో భాగాన్ని తీస్తానని స్పష్టం చేశారాయన.

## చారిత్రక చిత్రంలో నటించబోతున్న రష్మిక

రష్మిక మందన్న ప్రస్తుతం పలు భారీ చిత్రాలతో బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం ఈ భామ ఓ చారిత్రక చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. కెరీర్‌లో తొలిసారి ఆమె ఈ తరహా కథాంశంలో భాగం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. విక్కీ కౌశల్ కథానాయకుడిగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఈ చిత్రానికి 'చావా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఛత్రపతి శివాజీ పెద్ద కుమారుడు శంభాజీ మహారాజ్ వీరోచిత జీవితగాథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు. ఇందులో రష్మిక మందన్న కథానాయికగా ఖరారైంది. శంభాజీ భార్యగా ఆమె పాత్ర కథాగమనంలో చాలా కీలకంగా ఉంటుందని చెబుతున్నారు. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో మడాక్ ఫిల్మ్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ప్రస్తుతం రష్మిక మందన్న 'పుష్ప-2' 'యానిమల్' 'రెయిన్‌బో' చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.



## రజనీకాంత్‌కు వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలి: ఫ్యాన్స్ డిమాండ్

ప్రముఖ హీరో రజనీకాంత్‌కు వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలంటూ ఆయన అభిమానులు ట్విటర్ వేదికగా డిమాండ్ చేస్తున్నారు. రజనీకాంత్‌ను విమర్శించిన వారిపై ఆగ్రహిస్తున్నారు. #YSRCPApologizeRajini హ్యాష్‌ట్యాగ్‌తో కామెంట్లు పెడుతూ మీమ్స్ పోస్ట్ చేస్తున్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో రజనీకాంత్.. ఎన్టీఆర్, చంద్రబాబులతో తనకున్న అనుబంధం గురించి ప్రసంగించారు. దీనిపై వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. దీంతో "చిరకాల మిత్రుడు గురించి మాట్లాడితే తప్పేముంది? ఆయన ఎవరినీ కించపరచలేదు" అంటూ రజనీకాంత్ ఫ్యాన్స్‌కు పలువురు నెటిజన్లు మద్దతు తెలియజేస్తున్నారు. రజనీకి మద్దతుగా పలు మీమ్స్ నెట్టింట్లో వైరల్‌గా మారాయి.



ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సాత్విక్ జోడీ రికార్డు

ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టి జంట నయా రికార్డు లిఖించింది. 58 ఏండ్ల తర్వాత ఈ మెగాటోర్నీలో స్వర్ణం సాధించిన భారత షట్లర్లుగా వీరిద్దరూ చరిత్రకెక్కారు. పురుషుల డబుల్స్‌లో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం కాగా.. గతంలో దినేశ్ ఖన్నా 1965లో పురుషుల సింగిల్స్ చాంపియన్‌గా నిలిచాడు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 16-21, 21-17, 21-19తో ఎనిమిదో సీడ్ ఆంగ్ యే సిన్-టోయ్ యీ (మలేషియా) జంటపై గెలుపొందింది.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

గుజరాత్ x ఢిల్లీ
అహ్మదాబాద్- రా.7.30

# జైస్వాల్ అరుదైన ఘనత
## 1000వ ఐపీఎల్ మ్యాచ్‌లో సెంచరీ



రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. 1000వ ఐపీఎల్ మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. ఈ ప్రత్యేకమైన మ్యాచ్‌లో సెంచరీ బాదిన ప్లేయర్‌గా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 62 బంతుల్లో 16 ఫోర్లు, 8 సిక్స్‌లతో 124 పరుగులతో రాజస్థాన్ రాయల్స్‌కు 212 పరుగుల భారీ స్కోర్ అందించాడు. కెరీర్‌లో తొలి ఐపీఎల్ సెంచరీ అందుకున్న యశస్వీ.. ఈ ఘనతను అందుకున్న నాలుగో అతిపిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. ఈ జాబితాలో మనీశ్ పాండే అగ్రస్థానంలో ఉండగా.. రిషభ్ పంత్, దేవదత్ పడిక్కల్ యశస్వీ కన్నా ముందున్నారు. 19 ఏళ్ల 253 రోజుల వయసులో మనీశ్ పాండే సెంచరీ బాదాడు. రిషభ్ పంత్ 20 ఏళ్ల 218 రోజుల వయసులో ఈ ఫీట్ సాధించగా.. పడిక్కల్ 20 ఏళ్ల 289 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. యశస్వీ జైస్వాల్ 21 ఏళ్ల 125 రోజుల వయసులో ఐపీఎల్ సెంచరీ అందుకున్నాడు. అండర్ -19 వరల్డ్‌కప్‌లో సెంచరీ బాదిన యశస్వీ.. రంజీ ట్రోఫీ, ఇరానీ కప్, దులీప్ ట్రోఫీలో డబుల్ సెంచరీలు నమోదు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో సెంచరీ బాదిన యశస్వీ.. భారత్ ఏ తరపున కూడా శతక్కొట్టాడు. ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లో బ్రెండన్ మెక్‌కల్లమ్ కేకేఆర్ తరపున సెంచరీ నమోదు చేయగా.. 1000వ మ్యాచ్‌లో యశస్వీ జైస్వాల్ శతకం సాధించడం గమనార్హం. ఈ అసాధారణ రికార్డులతో యశస్వీ జైస్వాల్‌పై నెట్టింట ప్రశంసల జల్లు కురుస్తోంది. అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు ఈ యువ క్రికెటర్‌ను కొనియాడుతున్నారు.